



Regd. No. VJ/057/2006-2008 RNI No. 321106/76
LICENCED TO POST WITHOUT PRE-PAYMENT
PMG/VJ/PWPP/9/2006-2008 dtd/8-3-2006 at Vijayawada-10


# మీరు తప్పక చదవాల్సిన పుస్తకాలు



ఈ ఆధ్యాత్మిక రచనలు మీ భక్తి జీవితాలను ఎంతగానో ప్రభావితం చేసి మిమ్ములను ఆధ్యాత్మిక లోతుల్లోకి నడిపిస్తాయి. పాఠకులు ప్రతి ఒక్కరూ ఓ 10 లేదా 20 కాపీలు తెప్పించుకుని మీ దగ్గర ఉంచుకుని ఆయా సందర్భాలలో మీ స్నేహితులకు, బంధువులకు, ఇరుగుపొరుగు వారికి బహుమతిగా ఇవ్వండి. దేవుని వాక్యాన్ని వారితో పంచుకున్న వారవుతారు. దైవాశీస్సులు సమృద్ధిగా అనుభవిస్తారు.

## ఆచార్య ఆరార్కే గారి రచనలు

నేను - నా ప్రభువు (ఆరార్కే దంపతుల ఆధ్యాత్మిక అనుభవాలు) రూ. 10.
పరిశుద్ధాత్మ కార్యాలు రూ. 10. యోబు (కథానిక) రూ. 10.
సొలొమోను - షేబ (నవల) రూ. 20. సైతాను తంత్రాలు రూ. 10.

## దేవసహాయం గారు, ఇతర రచనలు

బైబిలు వచనాల ఆధారంగా ప్రార్థనలు రూ. 10. బైబిలు సిద్ధాంత సత్యాలు రూ. 30
ఈ తరంలో యేసు సాక్షులు మొదటి భాగము 25. రెండవ భాగము రూ. 15.

అన్ని పుస్తకాలు ఆర్డరు చేసిన వారికి పోస్టేజి ఉచితం. రిజిస్టరు పోస్టులో కావాలంటే మరో రూ. 30 అదనంగా పంపాలి.


**బాలస్పందన** (బాలల కోసం తెలుగులో ప్రచురించబడుతున్న మొట్టమొదటి పత్రిక)
సంవత్సర చందా రూ. 150 లు చందాదారులుగా చేరిన వారికి చిన్న పిల్లల పాటల కేసెట్ బహుమతిగా పంపబడును.

స్పందన, పోస్టుబాక్సు 415, విజయవాడ - 520 002
ఫోన్ : 2539 547, 2539 549, సెల్ : 9346619347

Regd. No. VJ/057/2006-2008 RNI No. 321106/76
LICENCED TO POST WITHOUT PRE-PAYMENT
PMG/VJ/PWPP/9/2006-2008 dtd/8-3-2006 at Vijayawada-10

# ఈ తరంలో యేసు సాక్షులు

వివిధ వ్యక్తుల జీవితాలలోని ఆధ్యాత్మిక అనుభవాలు, రక్షణ, స్వస్థత, అద్భుతాల సాక్ష్యాలు, మన పాఠకులు ప్రతి ఒక్కరూ ఓ కాపీ తెప్పించుకోండి. చదవండి. మీ విశ్వాసాన్ని అభివృద్ధి చేసుకోండి. ప్రభువును మహిమ పరచండి.




పేజీలు 247, వెల. 25/-

పేజీలు 133, వెల. 15/-

## శ్రీమతి గ్రేస్ విజయ గారి రచనలు, సేకరణలు - మీ ఆత్మలకు ఆశీర్వాదాలు కలిగించే ప్రచురణలు

ప్రతి ఒక్క విశ్వాసి కొన్ని కాపీలు తెప్పించుకుని యేసు ప్రభువును ఎరుగని మీ స్నేహితులకు, బంధువులకు కానుకగా ఇవ్వండి.

**స్పందన : పోస్టు బాక్స్ 415, దుర్గాగ్రహారం, విజయవాడ - 520 002.**

Regd. No. VJ/057/2006-2008 RNI No. 321106/76
LICENCED TO POST WITHOUT PRE-PAYMENT
PMG/VJ/PWPP/9/2006-2008 dtd/8-3-2006 at Vijayawada-10

"తండ్రి లేని వారి యెడల వాత్సల్యము చూపువాడవు నీవే". హోషేయ 14:3
"దిక్కులేని వారందరికి న్యాయము జరుగునట్లు న్యాయము జరుగునట్లు నీ నోరు తెరువుము". సామెతలు 31:9

# లిటిల్ ఏంజిల్స్ హోమ్స్ (అనాథ, పేద పిల్లల ఆశ్రమము)



శ్రేష్ఠమైన ఈ చిన్న పిల్లల పరిచర్యకోసం మీ వ్యక్తిగత, కుటుంబ, సంఘ ప్రార్థనలు కోరుతున్నాము. వీరి కోసం ప్రార్థించండి. ఒక బిడ్డను మీరు పోషించగలిగితే వారికయ్యే ఖర్చును ప్రతినెలా మీరు పంప వచ్చును. దయచేసి ప్రార్థించండి. దేవుడు మిమ్ములను ప్రేరేపిస్తే మీ సేవాకానుకలు పంపి సహకరించండి.

గమనిక :
చెక్కులు, డ్రాఫ్టులు పంపేవారు **SPANDANA** పేరు మీద పంపాలి. మీ విరాళము అందగానే మీకు ఉత్తరము వ్రాస్తాము. మీకు ఉత్తరం అందకపోతే మీరు పంపిన కానుక మాకు అందలేదని గుర్తించండి.



వివరాలకు :
డా॥ దేవ
లిటిల్ ఏంజిల్స్ హోమ్
పోస్టుబాక్స్: 415, విజయవాడ - 520 002.
ఫోన్ : (0866) 2539 547, 2539 549

31
1976 - 2007
సంవత్సరాలుగా దేవుని అపార కృపలో

# స్పందన

ఆధ్యాత్మిక మాస పత్రిక

*The largest circulated Telugu Spiritual monthly since 31 years*

మే 2007 | సంపుటి 31 | సంచిక 5



వ్యవస్థాపక, ప్రధాన సంపాదకులు : ఆచార్య ఆరార్కే మూర్తి

ప్రచురణకర్త సంపాదకులు : డా॥ దేవసహాయం దండల

గౌరవ సంపాదకులు : డా॥ జ్ఞాన భాస్కర్

సంపాదకవర్గం : బ్రదర్ జి. దేవరాజు, బ్రదర్ కె. పరమానందం, బ్రదర్ ఎన్. దేవానంద్, రెవ. కె.జాన్‌మోజెస్, శ్రీమతి ఎన్. లిల్లీ భాస్కర్, బ్రదర్ ఆర్. భూషణం

సహాయ సంపాదకులు : బ్రదర్ డి. ఎఫ్రాయిం, బ్రదర్ డేవిడ్ అబ్రహాం


## ఈ సంచికలో...


*పరలోకానికి ప్రతిబింబం!*

*సాటియైన సహాయం!*

*కట్టబడిన గాడిద ఎందుకు?*

*ఆత్మ కలిగించు ఐక్యత!*

*భార్యను ఎలా ప్రేమించాలి?*

*జీవిత గమ్యం!*

*బైబిలు సిద్ధాంత సత్యాలు!*

*గనుక!*


## చందా వివరాలు

| | స్వదేశంలో | విదేశాలకు |
|---|---|---|
| 1 సంవత్సరం | రూ. 100 | $20 |
| జీవిత సభ్యత్వం | రూ. 1000 | $150 |
| పోషక సభ్యత్వం | రూ. 100 (ప్రతినెల) | $20 |

పత్రిక చందాకు మించి పరిచర్య అభివృద్ధి కోసం కానుకలు పంపుచున్న చందాదారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు, స్పందన పరిచర్య నిమిత్తం మీరు పంపే కానుకలు, చెక్కులు, డ్రాఫ్టులు, ఎం.ఓ.లు, స్పందన **SPANDANA** పేరు మీద ఈ క్రింది అడ్రస్‌కు పంపాలి.


**స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక**

పోస్టుబాక్స్: 415, గాల్లపాటివారి వీధి, దుర్గాగ్రహారం, విజయవాడ - 520 002

ఫోన్స్ : 0866 - 253 9547, 253 9549


E-mail: read_spandana@yahoo.com



Founder & Chief Editor : **Acharya R.R.K.Murthy**

Printed, Published and owned by **DEVASAHAYAM DANDALA**
Printed at **Sri Arunodaya Offset Printers** Published from
# 30-3-13, Durga Agraharam, Vijayawada - 2.

# స్పందన - ప్రతి స్పందన



**సిలువ సిరులు**

మీరు పంపిస్తున్న స్పందన మాసపత్రిక క్రమంగా అందుతుంది. ఏప్రిల్ నెలలో మీరు ప్రచురించిన అంశాలు యేసుప్రభువు సిలువకార్యాన్ని చక్కగా వివరించాయి. మా జీవితాలకు సిలువకార్యాన్ని అన్వయించుకోడానికి సహాయపడ్డాయి. మారిన జీవితాలు శీర్షికలో ఏసుదాసు, విశాల గార్ల జీవితంలో మేలుచేసిన ఆ దేవాధిదేవునికే వేలాదిస్తోత్రాలు నా భార్య సుఖప్రసవం కొరకు ప్రార్థించ గలరు.

**– జీవన్ కుమార్, ఉత్తరాంచల్.**

**దేవుడు మాట్లాడుతున్నాడు**

నేను నా కుటుంబము ఏప్రిల్ నెల స్పందన చదివి ఎన్నో ఆధ్యాత్మిక విషయాలు నేర్చుకున్నాము. దేవుడు స్పష్టంగా ముఖాముఖిగా మాట్లాడినట్లుగా వ్రాస్తున్నారు. పత్రిక చాలా బాగుంది. దయతో మాకు ప్రతినెలా స్పందన పంపగలరు.

**-పి.యస్. రాజశేఖర్, చింతలవల్లి**

**బైబిలు సత్యాలు బాగున్నాయి**

స్పందన మాసపత్రిక మాకు ప్రతినెల అందుచున్నది. మా కుటుంబమునకు ఆధ్యాత్మికంగా సహాయపడుచున్నది. బైబిలు సత్యాలు ఎంతో వివరంగా వున్నాయి. ఇంకా ఎన్నో మర్మములతో కూడిన విషయాలు ప్రచురిస్తున్నారు. ఎన్నో తెలియని విషయాలు నేర్చుకుంటున్నాము. ప్రతి పేజినందు దేవుడు మాట్లాడినట్లు వుంటుంది. మీకు మా వందనములు.

**-ఆర్. సుదర్శనం,నల్గొండ**

**పరిచర్యలో సహాయకారి**

స్పందన మా ఆధ్యాత్మిక జీవితానికి ఎంతో మేలుచేస్తున్నది. బోధకులకోసం మీరు పత్రిక ప్రచురిస్తున్న క్లుప్త ప్రసంగాలు మా పరిచర్యకు ఎంతో తోడ్పడుతున్నవి. స్పందన పత్రిక ద్వారా అనేకమంది ఆధ్యాత్మిక మేలులు పొందాలని ప్రార్థిస్తున్నాము.

**– సిహెచ్.వెంకటేశ్వరావు, న్యూపాల్వంచ**

**ఆధ్యాత్మిక సహకారి**

స్పందన ఎడిటర్ గారికి ప్రభువు నామంలో వందనములు. స్పందన పత్రిక మా ఆత్మీయ ఉన్నతిని కాంక్షించే పత్రిక. ప్రతినెల మొదటి వారంలోనే పత్రికను అందుకుంటున్నాము. ఇందుకు కృషిచేస్తున్న సిబ్బందికి నా ధన్యవాదాలు.

**-బి.జె. శేఖర్, హిందూపూర్**

**ఆనందం, సంతోషం**

స్పందన ఎడిటర్ గారికి ప్రభువు నామంలో వందనములు. స్పందన పత్రిక మాకు చాల సంతోషాన్ని ఆనందాన్ని కలిగిస్తున్నది. ఏప్రిల్ నెల పత్రిక చదవడం ద్వారా సిలువ ద్వారా కలిగిన రక్షణను సంపూర్ణంగా గ్రహించ గలిగాము.

**-బ్రదర్ జీవానందం, హైదరాబాద్**



## సంపాదకీయం

# సార్థక దాంపత్యం

పరస్పర సంతృప్తిని చూరగొనే ప్రక్రియా విధానమే వైవాహిక జీవితం. సున్నితమైన భావాలు ఒకరిపట్ల ఒకరు పెంపొందించు కుంటారు. అరమరికలు లేకుండా భార్యాభర్తలు ఒకరినొకరు సదవగాహనతో సానుభూతి పూర్వకంగా అంచానా వేసుకోవాలి. అదే సార్థక దాంపత్యం. పురుషుడు కుటుంబానికి శిరస్సు. కుటుంబం సంక్షేమం అతడి మీదనే ఆధారపడి వుంది. నిరంకుశ ప్రవృత్తి కుటుంబానికి చేటు, భార్య భర్తలిరువురూ ఏక శరీరం. భర్త శరీరంలో భాగమే భార్య. భార్య భర్త వ్యక్తిత్వానికి సంపూరకం.

భర్త ప్రేమగల నాయకుడు. భార్యకు నొప్పికలిగితే, భర్తకూ నొప్పి అనిపించాలి. భార్య అక్కరలన్నీ తనవిగా భావించి వాటిని తీర్చాలి. భార్య సణగకూడదు. అలకలు, గయ్యాళి వైఖరంతా మానెయ్యాలి. నిష్టూరాలు, సాంప్రదాయకమైన దెప్పుళ్ళు మానెయ్యాలి. ప్రయోగాత్మకంగా, ప్రయోజనాత్మకంగా వ్యవహరించాలి. వైవాహికానందం వర్ధిల్లాలంటే భార్యాభర్తలు తమ వ్యక్తిగత లోపాలను గుర్తించి, ఎదుటి వ్యక్తిలోని బలహీనతల్ని గోరంతలు కొండంతలుగా చూడకుండా, జాగ్రత్తపడాలి. భార్యా భర్తలకు పిల్లలకు సర్వాంగీణమైన మానసిక, శారీరక, ఆధ్యాత్మిక ఆరోగ్యం గృహసీమలో ప్రవర్తిల్లాలి. దంపతులు చెట్టపట్టాలు పట్టుకొని జీవితంలోని సుఖదుఃఖాలలో సమదర్శనంతో తేలికగా నడిచి పోవాలి. ఒకరినొకరు బరువు కాకూడదు. భార్య "పతిప్రియగా" వుండాలి. యేసును వెంబడించాలంటే, లౌకిక సంపదలో భద్రతలేదని ముందు గ్రహించాలి.

దైవాశీస్సులు.

క్రీస్తునందు

**మీ ఆరార్కే**

## మనలో మాట

క్రీస్తునందు ప్రియులకు

మే నెల శుభాకాంక్షలు. ప్రతీ సంవత్సరంలాగానే ఈసారి కూడా మేనెల వివాహాల ప్రత్యేక సంచికగా ప్రచురిస్తున్నాము. కుటుంబాలలో ఉండాల్సిన అనేక ఆధ్యాత్మిక విషయాలను గురించిన వ్యాసాలు మీ ఆధ్యాత్మిక, కుటుంబ జీవితాలకు ఆశీర్వాద కారణంగా ఉండును గాక!

ఆ మధ్యన ఓ దంపతులకు కౌన్సిలింగ్ ఇచ్చేటప్పుడు ఇవ్వబడిన ఓ ప్రత్యేక మైన సలహా ఏమంటే – భర్త ఎన్నడే గాని దేవుని వాక్యంలో చెప్పబడిన మాట "స్త్రీలారా, మీ స్వపురుషులకు లోబడియుండుడి" అనే మాటను ప్రస్తావించకుండా "పురుషులారా, క్రీస్తు సంఘాన్ని ప్రేమించినట్టు......మీ భార్యలను ప్రేమించుడి" అనే మాటనే గుర్తుంచుకోవాలి. అలాగే ఆమెకు కూడా ఇవ్వబడిన సలహా " నా భర్త నన్ను ప్రేమించాలి" అని కాకుండా " క్రీస్తుకు లోబడినట్టు నా భర్తకు లోబడి యుండాలి" అనే విషయాన్నే గుర్తించాలి అని. కొంతకాలానికే ఆ కుటుంబంలోని పరిస్థితులన్నీ సరిచేయబడ్డాయి. దేవునికి స్తోత్రాలు.

అవును అనేక సార్లు ఇతరులు ఏం చేయాలో వారు అది చేయలేదని ఆలోచిస్తాము తప్ప మనము చేయవల్సిన మన బాధ్యతలను గురించి మరచి పోతాము. గుర్తుంచుకోండి, ఓ భర్తగా లేదా భార్యగా మీరు చేయవలిసినదాన్ని చేయండి, మిగతాది ప్రభువుకు అప్ప చెప్పండి మీ జీవితాల్లో కుటుంబాల్లో అద్భుతాలు చూస్తారు.

128 వ కీర్తనలోని మొదటి కొన్ని వచనాలను మీరు గమనిస్తే యెహోవాయందు భయభక్తులు గలవారికి లభించే అనేక ఆశీర్వాదాల గురించి చదువుతున్నాము.

1) వారి కష్టార్జితమును అనుభవిస్తారు. అనగా వారు చేసే పని ఆశీర్వాదంగాను, అభివృద్ధికరంగాను ఉంటుంది. వ.2

2) కుటుంబంలోని సంబంధాలు బాగుంటాయి. వ.3

3) వారి పిల్లల ఎదుగుదలను వారు చూస్తారు. వ.6

4) యెరూషలేము అనగా దేవుని మందిరము క్షేమంగా ఉండటం చూస్తారు. వ.5,6.

గమనించాలి, నిజంగా ఎవరు పవిత్రంగా ఉంటారో వారు నిజంగా సంతోషంగా ఉంటారు. యెహోవాయందు **భయభక్తులు కలిగి** ఆయన **త్రోవలలో నడి**చేవారికే ఈ ఆశీర్వాదాలన్నీ లభిస్తాయి. అలాంటివారు పరిపూర్ణ ఆత్మతో ఆయన్ను సేవిస్తారు, ప్రాణాధికంగా ప్రభువును ప్రేమిస్తారు. వారిని దేవుడు దీవిస్తాడు, దీవిస్తూఉంటాడు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలందరిలో దేవునికి ఎవరైతే భయపడతారో వారు దీవించబడతారు. ఏ దేశమైతే ప్రభువును ఘనపరుస్తుందో ఆ దేశాన్ని ప్రభువు ఘనపరుస్తాడు. దేశమే కాదు ఏ సంఘము ప్రభువును



ఘనపరుస్తుందో ఆ సంఘము దీవించబడుతుంది.

భార్య ఫలించే ద్రాక్షవలి. ద్రాక్షవల్లి ఇంటికి అల్లుక పోతుంది, అదెంతో శోభాయమానంగా ఇంటికి హారం వలె ఉంటుంది. ఫలించే ద్రాక్షవల్లి లాభదాయకము. న్యాయా 9.13 ప్రకారం మానవుణ్ని, దేవుణ్ని సంతోషపరచేది ద్రాక్షరసము. ద్రాక్ష చాల సున్నితమైనది, బలహీనమైనది, పొదరింటి ఆదరవు కావాలి, జాగ్రత్తగా చూచుకోవాలి, అయినా అది చాలా విలువైన మొక్క. నాజీరు వ్రతంలో దేవునికి ప్రత్యేకించబడిన వారు ద్రాక్షరసాన్ని రుచి చూడకూడదు కనుక, చాలా మంది అది మంచి చెడ్డల తెలివినిచ్చే వృక్షమని కూడా తలుస్తారు.

గమనించండి భర్త గృహములోనే భార్య స్థానము, ఆమె తన తన సర్వస్వాన్ని అక్కడే కలిగి యుంటుంది. ఆమె వ్యాపారము ఆమె పశువుల మందలు అన్నీ అక్కడే. దేవుని వాక్యంలో మనం చూస్తాము "నీ భార్య అయిన శారా ఎక్కడ? అదుగో అక్కడ గుడారములో (ఇంటిలో) ఉన్నది". అక్కడ కాక మరెక్కడ ఉంటుంది? ఆమె స్థానము ఇంట్లోనే. కాళ్ల క్రింద కాదు నలగత్రొక్కడానికి, ఇంటి మీద కాదు పెత్తనం చెలాయించటానికి. ఆ తరువాత **కీర్తన 129** లో చదువుతాము – ఇంటి మీద గడ్డి వాడిపోతుంది. అయితే ద్రాక్షవల్లి వలే, ఇంటిలో ఉండే ఇల్లాలు, విధేయురాలైన భార్య తన ప్రక్కటెముకలోనుండి బయటకు తీయబడిన ఎముక. ద్రాక్షవల్లి వలె ఆమె ప్రేమించ బడుతుంది. ఇంటి అంటుకొని పెరుగుతున్న ద్రాక్షవల్లిని మనం ఎటు పెరగాలంటే అటు మలచుకోవచ్చు, అణుకువ కలిగిన ప్రియమైన భార్యకూడా అంతే. ఆమె ఫలించే ద్రాక్షవల్లి. కేవలం పిల్లల విషయంలోనే కాదు, జ్ఞానము విషయంలో, నీతి విషయంలో, ఇంటిని శ్రద్ధగా చూచుకునే విషయంలో. **ఆదికాం. 49 22** యోసేపును గురించి చెప్పబడింది. యోసేపు ఫలించెడు కొమ్మ... దాని రెమ్మలు గోడమీదికి ఎక్కి వ్యాపించును. **కీర్తన 80.11** దాని తీగెలు సముద్రమువరకు వ్యాపించెను. ఇది ఫలించే ద్రాక్షవల్లి. కారుద్రాక్షలు కాదు, ఆ స్థలము వ్యర్థము కాదు కాని మంచి ద్రాక్షవల్లి.


**పిల్లలు ఒలీవ మొక్కల** వలె ఉంటారు. బోజనపు బల్ల చుట్టూ పిల్లలు ఉంటారు. యోబు భక్తుని సాక్ష్యం చూడండి. ***29.5.*** సర్వశక్తుడు ఇంకను నాకు తోడైయుండెను. నా పిల్లలు నా చుట్టును ఉండిరి. ఒలీవ మొక్క కొన్నిసార్లు దుర్గుణాలు కలిగియున్నా అంటుకట్టబడిన జీవితం ద్వారా (రోమా 11.17) వారిలో అద్భుతాలు చూడగలము.

దేవునియందు భయభక్తులు గలవారికి దేవుడిచ్చే ధన్యతలు అనేకం ఉన్నాయి. దేవుడు మిమ్మును మీ కుటుంబాలను సమృద్ధిగా దీవించును గాక!

ప్రభువునందు మీ సోదరుడు

**దేవసహాయం దండల**

ఈ మాసపు ప్రసంగం



# పరలోకానికి ప్రతిబింబం

ఆచార్య ఆర్కే మూర్తి

**క్రైస్తవ కుటుంబం దేవుని వాక్య పఠనకు, ప్రయోగానికి విద్యాపీఠం లాంటిది. ద్వితి. 6:4-9 లో కుటుంబంలోని పరస్పర సంబంధాలలోకి దేవుని వాక్యం ఎలా చొరవ చేసుకుని పోతుందో చెప్పబడింది. దేవుని వాక్యం హృదయంలో వుండాలి. పిల్లలకు దేవుని వాక్యం నేర్పాలి. ఇంట్లోకూర్చున్న ప్పుడు, త్రోవను నడిచేటప్పుడు, పరుండినప్పుడు లేచినప్పుడు దేవుని వాక్యమే మాట్లాడాలి. సూచనగా దేవుని వాక్యాన్ని చేతికి కట్టుకోవాలి. అది కండ్ల నడుమ బాసికంలాగా వుండాలి. నీ యింటి ద్వారబంధాల మీద గవునుల మీద వాటిని రాయాలి.**

**బలహీన ఘటం :-**

1పేతురు 3:7లో భార్య బలహీన ఘటమని చెప్పబడింది. భార్య భర్తకు విధేయురాలు కావాలి. ఇది యుక్త ప్రవర్తన. భార్యలు శారాను బోలి, భర్తకు విధేయురాలై, వారిని తమ సాశీల్యాన్ని బట్టి ప్రభువు వైపుకు మరల్చాలి. శారా ఆదర్శగృహిణి. భర్తకు పూర్తిగా లోబడిన ఉత్తమ ఇల్లాలు.

భార్య అవిధేయురాలైనా. పాపం చేసినా, ఆమెను క్షమించి, పవిత్రీ కరించుకునే భర్తలో క్రీస్తు సాశీల్యం ప్రతిఫలిస్తుంది. దేవుడు మనల్నెంతో క్షమించాడు. ఇశ్రాయేలు జాతి ఎంతో వ్యభిచరించినా దేవుడు క్షమించ లేదూ? వైవాహిక వ్యవస్థలో దేవుని సంఘం యొక్క ప్రతిబింబం కనబడుతుంది.

**త్యాగపూరిత ప్రేమ :-**

కుటుంబంలో భార్యా భర్తలు దేవుని వాక్యసూత్రాలను అమలు పరిస్తే, వారిద్దరూ క్రీస్తునందు ఆత్మపూర్ణులై వుంటే, కుటుంబం పరలోకానికి ప్రతిబింబం కాగలదు. క్రీస్తు తన సంఘాన్ని ప్రేమించినట్లు అతడామెను ప్రేమించాలి. ఆమె అర్హత లేనిదైనా ఆమె కోసం త్యాగం చేయాలి. ఆమెతో ఆధ్యాత్మిక అంతస్తులో సహవసించాలి. అప్పుడు దేవుడు వుద్దేశించాలి. అప్పుడు దేవుడు



వుద్దేశించిన కుటుంబం రూపొందుతుంది.

పరమగీతంలో భార్యా భర్తల వైవాహిక ప్రేమ ఉదాత్తంగా చిత్రించబడింది. రెండో అధ్యాయంలో షూలమ్మితి అంటోంది. "ప్రియకాపరీ! నీవు నాకు, కుటుంబానికి శిరస్సువు. నీవే నా పోషకుడివి నాకు కాపుదల నువ్వే. నా అదరణ నీవే. నీయందే నాకు భద్రత క్షేమం. నా నాయకుడివి ఆనందకారకుడివి నువ్వే." అంటూ గానం చేసింది. 7:10లో నేను నా ప్రియుని దానను అతడు నా యందు ఆశాబద్ధుడు అంది. 2:16లో నా ప్రియుడు నా వాడు, నేను అతని దానను అంది.

**మనోజ్ఞ వర్ణన :-**

పరమగీతం 5వ అధ్యాయంలో తన ప్రియుడిని మనసార వర్ణిస్తోంది. నా ప్రియుడు ధవళవర్ణుడు. ఆయన వెంట్రుకలు, నేత్రాలు, అతని చెక్కిళ్లు, పెదవులు, చేతులు, కాళ్ళు, ఆయన వైఖరి, నోరు ఎంతో అందమైనవి. ఆయన అతి కాంక్షణీయుడు. ఇతడే నా ప్రియుడు. యితడే నా స్నేహితుడు. అహో ఎంత మనోజ్ఞ వర్ణన! ఆయన నిరంకుశుడు కాదు.

కాపరి, షూలమ్మితి యిద్దరూ ఆదర్శ దంపతులు నిజమే! కాని, 5 వ అధ్యాయంలో వీరికొక సమస్య ఏర్పడింది. ఆమె ఆయనకు లోబడలేదు. ఒక రోజు భర్త ఆలస్యంగా యింటికొచ్చాడు. అప్పటికే ఆమె పడుకుంది. నిద్రపోయింది. ఆమెపట్ల అతనికెంతో ప్రేమ. అతడు తలుపు తట్టుతున్నాడు. "తలుపు తీయమని ప్రాధేయపడి అడుగుతున్నాడు! నేను పడుకున్నాను, నేను లేవలేను, నన్ను తొందరపెట్టకు." అంటోందావిడ.

అతడు గడియమీద చెయ్యి పెట్టాడు. అప్పుడామెకు జాలికలిగింది. పశ్చాత్తాప్తు రాలైంది. లేచి, నడిచి వెళ్ళి తలుపు తీసింది. కాని, ఆలస్యమైంది. ఆయన వెళ్ళి పోయాడు. ఆయన నిరంకుశంగా, దౌర్జన్యంగా కేకలు పెట్టలేదు. ఎంతో సౌమ్యంగానే వ్యవహరించాడు. ఆమె తన ప్రియుని కోసం – అన్వేషణ మొదలెట్టింది. చిట్టచివరికి ఆయనను తోటలో కనుగొన్నది. ఆయన ఆమెను కోప్పళ్ళేదు. నేనొస్తే ఎందుకు తలుపు తీయలేదు అని దండించలేదు. తమ వైవాహికానందాన్ని స్ఫురణకు తెచ్చే కమ్మని మాటలు పలుకుతున్నాడు. సమస్య తీరిపోయింది. భార్య భర్తలిద్దరూ ఆ తరువాత సుఖంగా వున్నారు. యిదీ కథ!

క్రైస్తవ కుటుంబాలు వాక్యానుసారంగా తీర్చిదిద్దబడాలంటే, అధికారమూ, విధేయత, పరస్పర విద్యుక్తాల గుర్తింపు, సదవగాహన, సహకారం వుండాలి. అప్పుడే యేసు ప్రభువు నందు కుటుంబం సర్వాంగ సుందరంగా పరిణతి చెందగలదు. దైవాశీస్సులు!.

# సాటియైన సహాయం



డా॥ దేవసహాయం దండల

దేవుడైన యెహోవా **"నరుడు ఒంటరిగా ఉండుట మంచిది కాదు. వానికి సాటియైన సహాయమును వాని కొరకు చేయుదు ననుకొనెను."** ఆది 2:18.

స్త్రీ పురుషులు ఒకరికి ఒకరు లేకుండా సంపూర్ణులు కారని దేవుడు వివాహాన్ని స్థాపించాడు. ఒకరికి మరొకరు సహాయంగా వుండాలి. సహాయకారంగా ఉండాలని దేవుడు స్త్రీని పురుషుని కొరకు చేశాడు. దురదృష్టవశాత్తూ, ఆదాము విషయంలో దేవుని ఉద్దేశాన్ని నెరవేర్చడానికి తోడ్పడడానికి బదులుగా హవ్వ అతడు ఓడిపోవడానికి కారణం అయింది.

హవ్వ అపవాదికి సహకారి అయ్యింది. అపవాది సూటిగా ఆదామును నాశనం చేయలేకపోయాడు. గనుక సహాయకారి అయిన స్త్రీ ద్వారా అతడు పనిచేశాడు.

**బాధ్యతలు :-**

క్రైస్తవ వివాహ సంబంధాలను గూర్చి పేతురు తన మొదటి పత్రికలో విశదంగా రాశాడు. 1పేతురు 3వ అధ్యాయం చదవండి. వివాహాన్ని గూర్చి బైబిలు ఎప్పుడు చర్చించినా మొదట భార్య పాత్రను, ఆమె బాధ్యతల్ని పేర్కొని ఆ తరువాత భర్త పాత్రను చర్చిస్తుంది. "మరియు ఆదాము మోసపరచబడలేదు గాని స్త్రీ (హవ్వ) మోసపరచబడి అపరాధములో పడెను." 1 తిమోతి 2:14).

వివాహంలో సరిగా నడుచుకోవలసిన భాధ్యత ముఖ్యంగా స్త్రీకి ఎంతో అవసరం. అలాగైతేనే చాలవరకు దేవుని చిత్తాన్ని నెరవేరుస్తూ సామరస్యత గలిగి కుటుంబ జీవితాలను ఆనందంగా చేసికోవడానికి వీలవుతుంది. ఆమె అలా చేయకపోతే హవ్వ చేసినట్లు అపవాది చిత్తమే అవుతుంది.

అలాగని ఏ పురుషుడు కూడా సొంత తప్పుల్ని సమర్ధించుకోకూడదు. వివాహంలో తన బాధ్యతను నిర్వహించడంలో వెనుకబడకూడదు. స్త్రీతో సమానమైన, అంతకన్న అధికమైన భాధ్యతలే పురుషుని కున్నాయి. "అటువలె పురుషులారా, జీవమను కృపావరములో మీ భార్యలు మీతో పాలివారై ఉన్నారని యెరిగి ఎక్కువ బలహీన ఘటమని భార్యను సన్మానించి మీ ప్రార్ధనలకు అభ్యంతరము కలుగకుండునట్లు జ్ఞానము చొప్పున వారితో కాపురం చేయుడి."

**శ్రద్ధాభరితమైన వాతావరణం :-**

గృహంలో ప్రేమ, శ్రద్ధాభరితమైన వాతావరణం సృష్టించడానికి భార్యభర్తలిద్దరికీ సమానమైన బాధ్యత ఉంది. ఆమె తన వినయ, సాత్వీక, శాంత స్వభావాల ద్వారా, అతడు కుటుంబ సభ్యుల అన్ని ఆర్ధిక, మానసిక వాస్తవ అసరతలను తీర్చే బాధ్యతను వహించడం ద్వారా దీనిని సాధించాలి.



ఎప్పుడైతే వివాహజీవితంలోని సామరస్యం చెదిరి పోతుందో, అప్పుడు స్త్రీ నుండి లభించే ప్రోత్సాహం, సహాయం పురుషునికి లేకుండా పోతాయి. స్త్రీ ఎంత పనిచేసినా, దాని నుండి ఆమెకు ఎంత తృప్తి కలిగినా దానికి మించిన తృప్తిని తన భర్త ప్రేమ వల్ల, ఆయన సంరక్షణ వల్ల పొందుతుంది.

క్రైస్తవ విశ్వాసికి దేవుని తరువాత ఉండవలసిన అత్యంత ముఖ్యమైన సంబంధం తన బార్యతోనే "ఈ కారణం చేత, పురుషుడు తన తల్లిని, తండ్రిని విడిచి తన భార్యను హత్తుకొనును. వారు ఏకశరీరమైయుందురు." ఆది 2:24. భార్యతో జీవించాలని మానవుని దేవుడు నియమించివుంటే అతని ప్రథమ బాధ్యత భార్యయే! ఆ సంబంధంలో మరేదీ జోక్యం కలిగించుకోవడం దేవుని చిత్తం కాదు.

తన పరిచర్యకు మిమ్మల్ని పిలిచిన అదే దేవుడు నీ భార్యను నీ కనుగ్రహించి, ఆమెను ప్రేమించమని ఆదేశించాడు. ఎఫెసి 5:25). ఎప్పుడైతే స్త్రీ, పురుషుడు పరస్పరం అప్పగించుకోవడం నేర్చుకుంటారో మరెక్కడా కనుగొనలేనంత వైవాహిక ప్రేమ సాఫల్యతను అనుభవిస్తారు.

**గట్టి పునాది :-**

క్రీస్తు సంఘాన్ని ప్రేమించిన రీతిగా మీరు మీ భార్యను ప్రేమిస్తే, మీ భార్య మాత్రమే కాక, మీరు ప్రయోజనాన్ని పొందుతారు. ఏ భార్యయైనా తనను ప్రేమించే భర్తను ప్రేమించి గౌరవిస్తుంది. భర్తలు సరిగా చూసుకుంటున్నప్పుడు, భార్యలు లోబడటంలో కష్టముండదు. తమ భార్యల్ని ప్రేమించి వారిపట్ల శ్రద్ధచూపి అంతరంగ విషయాల్ని వారితో పంచుకునే పురుషులు సాతాను తాకిడికి నిలబడగల పునాది మీద వివాహజీవితాన్ని నిర్మించుకుంటారు. మీ భార్య విషయంలో దేవుడిచ్చిన భాధ్యతను మరచిపోతే, మీ సేవ ఎంత ముఖ్యమైనదని మీరనుకున్నా ఎంత సఫలత పొందినా మీరు తుదకు ఓడిపోతారు.

క్రీస్తు సంఘాన్ని ప్రేమించినట్టు, మీ భార్యను ప్రేమించడం నేర్చుకోండి. మీ గృహస్థ జీవితాన్ని సరిగా ఉంచుకోండి. మీ జీవితాంతం మీ భార్యను ప్రేమిస్తానని వాగ్ధానం చేశారని మర్చిపోకండి. ఆమె కూడా మరచిపోదు..

**వాక్యోదక స్నానం :-**

ప్రేమకు లక్ష్యం పవిత్రత, పరిశుద్ధత. క్రీస్తు తన సంఘాన్ని ప్రేమించి దానిని పవిత్రంగా, నిష్కళంకంగా రూపొందించుకోగోరాడు. అలాగే భర్త భార్యను పవిత్ర లక్ష్యంతో ప్రేమించాలి. భర్త పరిశుద్ధ ప్రేమికుడై వుండాలి. వ్యాక్యోదక స్నానం నీ భార్యకు అనుదినం నీవు చేయించాలి. నీ భార్య నీయందు సంపూర్ణ తృప్తిని చూరగొనాలి. ఆమెకు నువ్వేమీ తక్కువ చేయకూడదు. నీ స్వంత శరీరాన్ని చూసుకున్నట్టు ఆమె విషయం ఎంతో శ్రద్ధ వహించాలి.

విశ్వాసుల వివాహంలో స్త్రీకి ఎంతో గౌరవం, ఘనత ఆపాదించబడ్డాయి. స్త్రీ పురుషుడితో సమానం. ఇద్దరికి సమానమైన విలువలు, బాధ్యతలు వున్నాయి. వీరి పనులు వేరైనా, గమ్యం ఒకటే! క్రీస్తునందు భార్య భర్తలిరువురూ ఒక్కటే! భక్తిగల భార్య విధేయురాలు. భక్తిగల భర్త ప్రేమికుడు. కుటుంబం ఓచిన్న తరహా సంఘమైతే భర్త ఓ పాస్టరు. భార్య సేవిక, పిల్లలు సంఘస్తులు. దేవునికి స్తోత్రం!!!

# కట్టబడిన గాడిద ఎందుకని?

సహో॥ సైలస్ ఫాక్స్

## ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన భక్తుల ప్రసంగాలు

క్రీస్తుప్రభువు నలభై దినాలు సైతానుచేత అరణ్యమందు శోధింపబడి, అడవిమృగాలతో కూడా వున్నాడని మార్కు 1:13 తెలియపరుస్తుంది. ఆయన అడవి మృగాలకు కూడా ప్రభువు. గాడిద పిల్ల యేసయ్యకు అవసరమైవుంది. ఈ సందర్భమంతా మార్కు 11:1-11లో చూడగలం.

**ఈ గాడిద చిన్నది :-**

యోహాను 12:14-15 లో ఆయన ఒక చిన్న గాడిదను కనుగొని దానిమీద కూర్చున్నాడని రాయబడివుంది. చిన్న వస్తువులు పెద్ద ప్రభువుకు కావాలా? ప్రారంభదినాలలో మోషే చేతిలో గొర్రెలు తోలే సామాన్యమైన కర్ర మాత్రమే వుండేది. ఆ తరువాత అది పరిశుద్ధ పరచబడిన గొప్ప సాధనమైవుండి 'దేవుని కర్ర' అనబడింది. నిర్గమ 4:2, 4:20 చూడండి. అవును చిన్నవారు, చిన్న సామాను, క్రీస్తుకు దొరికితే చాలు. వారి ద్వారా తన క్రియ జరుపుకోగలడు. మనమిచ్చే చిన్న కానుక దేవుని చేతికి అందిస్తే గొప్పకార్యాలు ఆయన ద్వారా చూడగలం.

**గాడిదకు యజమానుడున్నాడు :-**

లూకా. 19:33 లో ఆ గాడిద పిల్లను విప్పుచుండగా దాని యజమానులు మీరు గాడిద పిల్లను ఎందుకు విప్పుతున్నారని అడ్డగించారు. ఆ గాడిద, యజమానుని ఆధీనంలో వుంది. అయితేనేమి? శిష్యులు ప్రభువు తమకు చెప్పినట్లు పలికినప్పుడు యజమానులు మౌనంగావున్నారు. అది ప్రభువుకు కావలసింది. ప్రభువు ప్రభుత్వమే గొప్పది. ఆయనకు కావలసిన దానిని అడ్డగించే వారెవరు?

గాడిద సేవకు యోగ్యమైనది కాదు. గాడిద అపవిత్ర జంతువులతో చేర్చబడింది. అలాగే పాపి నైజముగా అపవిత్రుడు. ఆ పాపి ప్రభువు వద్దకు వస్తే ఆయన రక్తంలో పవిత్రుడు కాగలడు.

**కట్టబడిన గాడిద :-**

లూకా 19:30లో కట్టబడియున్న గాడిద మీకు కనబడునని రాయబడివుంది. యిద్దరు శిష్యులు ఆ గాడిద పిల్ల కట్లు విప్పారు. మనమైతే క్రీస్తుచేత విప్పబడ్డాము. పాపానికి కట్లున్నాయి. ఆ గాడిద కట్టబడివుండి విడుదలపొంది క్రీస్తు





సేవార్ధమై మంచి సాధనమైంది. మార్కు 11:2లో దానిమీద ఏ మనుష్యుడు కూర్చోలేదు అని రాయబడివుంది. అంటే క్రీస్తు చనిపోయినప్పుడు లూకా 23:53 ఎవడును అంతకు ముందు మునుపెన్నడూ వుంచబడని రాతి సమాధిలో వుంచబడింది. క్రీస్తు సమాధి కొత్తది. ఆయన వాహనమైన గాడిద కూడా క్రొత్తదే!

ఎంతోమంది కేకలు, చేతులతో కొమ్మలు ఊపడం, ఎంతో సందడి, గాడిద బెదరివుండవచ్చు. కాని అలాజరగలేదు. కారణమేమిటో తెలుసా? అది క్రీస్తు చేతిలో ఆయన స్వాధీనంలో వుంది.

మార్కు 12:4 గమనించండి. వీధిలో యింటిబయట తలవాకిట ఆ గాడిదపిల్ల కట్టబడివుంది. రెండుదారులు కలిసే చోట ఆ గాడిదపిల్ల కాచుకుని వుంది. రెండుదారులున్నాయి గనుక క్రీస్తు కోసం గట్టి తీర్మానం చేసికొని మరణం నుండి జీవములోనికి దాటి రావాలి. దాటి వచ్చిన తరువాత సహితం క్రైస్తవ జీవితంలో రెండు దారులున్నాయి. శరీరం ఆత్మకును, ఆత్మ శరీరానికి అడ్డము. అయితే ఆత్మ గెలవాలి. గలతీ 5:16.

తప్పిపోయిన గాడిదను గూర్చి నిర్గమ 23:4లో చెప్పబడింది. యెషయా 53:6లో మనం చూడగలం. గాడిదకంటే మానవుడు అధముడని దేవుడే యెషయా 1:3లో పలుకుతున్నాడు. గాడిద సొంతవాని దొడ్డి తెలుసుకొనును. గాడిదకున్నంత తెలివి తప్పిపోయిన మానవులకు లేదు గదా?.

నోరులేని గార్ధబము మాటలాడి బిలాము ప్రవక్త యొక్క వెర్రితనాన్ని అడ్డగించింది. గాడిదను ఊరేగించినప్పుడు ఎంత ఘనత వచ్చింది. అయితే దానినెక్కిన క్రీస్తు గొప్పవాడు. క్రీస్తుకు యెద్దకు రండి. మొదటిగా ఆయన మిమ్ములను రక్షించి, రెండవదిగా తన సేవా సంబంధంగా వినియోగిస్తాడు. ప్రభువుకు యిచ్చే ప్రతి కానుక తన సేవా పరిచర్యలకు వాడబడుతుందనటంలో ఎలాంటి సందేహం లేదు. నీవే ప్రభువుకు మొదటి కానుకవు! ఏమంటావు?

**దయచేసి ప్రార్ధించండి!**

**స్పందన పరిచర్యలలో చాలా మంది ప్రియులు సహకరిస్తున్నారు. ఆర్ధికంగా, నైతికంగా, ఆధ్యాత్మికంగా మీరిచ్చే ప్రతివిధమయిన సహకారం కోసం మా నిండు వందనాలు. ఈ పరిచర్యల కోసం అనుదినం మీ నిత్య ప్రార్ధనల్లో జ్ఞాపకం చేసుకోవాలని మనవి.**

# ఆత్మ కలిగించు ఐక్యత

పాస్టర్ జి. దేవరాజు

**ఆత్మ కలిగించు ఐక్యతను కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగిన వారై.... నడచుకొనవలెనని, ప్రభువును బట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలు కొనుచున్నాను. ఎఫెసి 4:1**

**ప్రతి వ్యక్తి చూపవలసిన శ్రద్ధలు :**

1. వాక్యములో..
   నిర్గమ. 15:25, ఎజ్రా 8:3.
2. ఐక్యతను కాపాడుకొనుటలో..
   ఎఫెసి 4:1.
3. కష్టంలోనున్న వారిని ఆదరించుటలో
   2 తిమోతి 1:16,17.
4. దేవుని పనిలో.. యిర్మియా 48:10.

**1. ఐక్యత నిర్వచనము :**

దేవుని వాక్యములో చెప్పబడిన ఈ ఐక్యత అన్నింటికన్న ఉన్నతమైనది. ఈ ఐక్యత డబ్బు మీద కాక, పరిస్థితుల మీద కాక కేవలము ప్రభువు మీదనే ఆధారపడి ఉంటుంది. ఇద్దరు ఐక్యపరచబడినప్పుడు వారికి ఇద్దరుగా కాక ఒక్కరిగానే కనబడతారు.

**2. ఐక్యతను చూపించుటకు పరిశుద్ధాత్మ దేవుడు వాడిన రెండు గొప్ప ఉదాహరణలు**

**1. శరీరము :** "సంఘము ఆయన శరీరము." ఆయన ఆ శరీరమునకు శిరస్సు. ఎఫెసి 4:16, మనము దేవుని కుటుంబము మాత్రమే కాదు ఆయన శరీరము మనమందరము ఒక్కొక్కరము ఆయన శరీరములోని అవయవములై యున్నాము. రోమా 12:4,5 ఎఫెసి 5:25, 1 కొరింథి 10:17 "అనేకులమైన మనము ఒక్క శరీరమై యున్నాము." ఈ ఐక్యతకు సమానమైన సాటియైన ఐక్యత మరొకటి లేదు.

**2. భార్యా భర్తలు :**

ఎఫెసి 5:31,32 ఇది మొదటి ఉదాహరణకు అనుబంధమైనదే ఇది ప్రభువు బిడ్డలు ప్రభువుతో కలిగియుండే ఐక్యతను చూపించుచున్నది. ప్రభువు బిడ్డలు ప్రభువుతో ఇలాంటి గొప్ప సంబంధము కలిగియుండాలి. ప్రభువు బిడ్డలు ప్రభువు పట్ల మరియు ఒకరిపట్ల ఒకరు విధేయత కలిగి యుండాలి, ఒకరికొకరు లోబడి యుండాలి. ఒకరి కంటే ఒకరు యోగ్యముగా యెంచుకోవాలి. రోమా 12వ అధ్యాయము గొప్ప అధ్యాయము.



**3. ఐక్యతకు అవసరమైన ప్రాముఖ్య విషయాలు :**

**1. క్షమాపణ:**

ఎఫెసి 4:32 – మత్తయి 18:21-35 ఎక్కడైతే నిజమైన క్షమాపణ ఉంటుందో అక్కడ నిజమైన, పరిపూర్ణమైన సమాధానము ఐక్యత ఉంటుంది.

ప్రభువు నేర్పించినది, మాదిరి చూపించినది క్షమాపణ విషయములోనే. మన నీతి పరిసయ్యుల నీతికంటె శాస్త్రుల నీతికంటె అధిగమించాలి. మత్తయి 5:20.

**2. విధేయత :**

సంఘములో ఉండవలసిన రెండవ ప్రాముఖ్యమైన సుగుణము విధేయత. విధేయత అన్నమాటకు మూలభాషలో 3 సుగుణాలున్నాయి. 1. సాత్వీకము, 2. తగ్గింపు, 3. దీనత్వము ఈ మూడింటి సమ్మేళనమే విధేయత. ఇదే ప్రభువు మత్తయి 18:1లో చెప్పారు. దీనిని మనము కలిగియున్నప్పుడు సంఘములో దేవునికి మహిమ కలుగుతుంది. అంతేకాక నిజమైన విధేయతలో లోబడే స్వభావము ఉంటుంది. ఎఫెసి 5:4 క్రీస్తునందలి భయంతో ఒకనికొకడు లోబడి యుండుడి విధేయత ద్వారా మనము దేనినైన సాధించగలము.

**3. సహనము :**

ఎఫెసి 4:1, గలతి 6:1,2 సహనము ద్వారా ఒక వ్యక్తిని మార్చవచ్చు, సహనము ద్వారా ఒకరినొకరు అర్థం చేసికొనగలము. సహనము ద్వారానే దేవుని చిత్తమును నెరవేర్చగలము. కోపము ద్వారా దేవుని చిత్తము నెరవేర్చలేము ఎఫెసి 4:26, కొలస్సి 3:12.

**4. ఐక్యతను భంగపరచునవి :**

ఒకరిపట్ల ఒకరికి కలిగే అపార్థము. ద్వేషము, అన్యాయం, కోపము మొదలగునవి వీటిని ప్రభువు బిడ్డలు విసర్జించాలి. యాకోబు 3:13, 14, కొలస్సి 3: కొలస్సి 3:5-11.

**5. ఐక్యత లేకపోవుటవలన కలిగే నష్టాలు**

ఐక్యత లేని చోట ప్రభువునకు మహిమ ఉండదు. ఐక్యతలేని చోట ప్రభువు సన్నిధి ఉండదు. ఐక్యత లేని చోట ప్రభువు పని జరుగదు. ఐక్యత లేని చోట అపవాది ఉంటాడు. అక్కడ కలవరము, పతనము ఉంటుంది.

**6. ఐక్యత వలన కలిగే ఫలము :**

ఐక్యత ద్వారా అసాధ్యమైనవి సాధించవచ్చును అ.కా. 12:15 ఐక్యత ద్వారా దేవుని ఉజ్జీవాన్ని చూడవచ్చును. ఐక్యత ద్వారానే నిజమైన సంతోషాన్ని పొంద గలము. ఐక్యత ద్వారా అనేక రెట్లు పని సులభముగా చేయవచ్చును. ఐక్యత ద్వారా శత్రువును తేలికగా జయించవచ్చును. దేవుడు ఆశించేది ఐక్యత, అసలు దేవునిలో ఉన్నది ఐక్యత. యోహాను 17:22, యోహాను 17:20,21.

పిలుపు కలిగిన యువ్వనస్థులకు సదవకాశం

# న్యూమా బైబిల్ ఇన్‌స్టిట్యూట్

(A Ministry of Messiah Fellowship)

ప్రభువు రాకడ సమీపముగా నున్న ఈ దినములలో నశించుచున్న ఆత్మలను క్రీస్తులోనికి నడిపించు బాధ్యత సేవార్హమైన పిలుపు కలిగిన యవ్వనస్థులపై ఉంది. వారు ముందుగా క్రీస్తును గూర్చి సరియైన జ్ఞానము కలిగినవారై క్రీస్తు శిష్యులుగా ఎదగాలి. పరిచర్యను గూర్చి వాస్తవమైన దృక్పథమును అలవరచుకొని, స్పష్టమైన దర్శనమును పొందుకోవాలి. అట్టివారిగా యవ్వనస్థులను తీర్చిదిద్దు ఉద్దేశ్యముతో "న్యూమా బైబిల్ ఇన్‌స్టిట్యూట్"ను కొనసాగిస్తున్నాము.

## కోర్సు వివరములు

C.B.S. (సర్టిఫికెట్ ఇన్ బిబ్లికల్ స్టడీస్) - 10వ తరగతి లోపు వారికి

D.B.S. (డిప్లొమా ఇన్ బిబ్లికల్ స్టడీస్) - 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి

కోర్సు వ్యవధి : 1 సంవత్సరము   బోధనా భాష : తెలుగు

**ప్రవేశార్హతలు :**

మారుమనస్సు, రక్షణానుభవము, పరిచర్యార్హమైన దేవుని పిలుపు,

18 సంవత్సరములు మరియు ఆ పైన వయస్సు

**భోజనము, వసతి :** ఉచితం

## విశేషతలు

- దేశ, విదేశములలోని ఉత్తమ బైబిల్ కళాశాలలలో శిక్షణ పొందిన, సేవానుభవము, ప్రభువు పరిచర్యాభివృద్ధికై యువ్వనస్థులను సిద్ధపరచాలను భారము కలిగిన అధ్యాపక బృందము.
- బైబిలు సంబంధిత మరియు ఆచరణాత్మక అంశముల సమన్వయం.
- తెలుగు - ఇంగ్లీషు పుస్తకములతో కూడిన లైబ్రరీ.
- ఆసక్తి కలిగిన దంపతులకు ప్రత్యేక అవకాశము

తరగతులు ప్రారంభము జూన్ 3వ వారం

**అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్ కొరకు వెంటనే వ్రాయండి.**

సజ్జా ఎలియాజరు, ప్రిన్సిపాల్

10-110, తులసీనగర్, విజయవాడ -7. ఫోన్ : 0866 - 2550575, 9948153971, 99898 95858



ఇక్తూస్ ఏడ్

శిక్షణ పొందండి ! శిష్యులనుగా చేయండి !!

# మరనాత వేద పాఠశాల - విశాఖ

**మరనాత విశ్వాస సమాజపు పరిచర్య**



10 కోట్లమందికి పైగా ఉన్న తెలుగు వారికి సువార్తను అందించే మహోద్యమంలో సుశిక్షితులైన సువార్తికులు, కాపరుల కొరత తీవ్రంగా ఉంది.

సత్య సువార్త మార్పులేనిది కాని మారుతున్న కాలానుగుణంగా సువార్త పరిచర్య పద్ధతులలో మార్పు రావాలి. రెండు దశాబ్దాలకు పైగా **మరనాత వేదపాఠశాల** యౌవనస్థులను సేవ, వాక్య తర్ఫీదులో దైవసేవకు, దేశసేవకు అక్కరకు వచ్చే యోధులుగా తీర్చిదిద్దుటలో ఉన్నతస్థాయికి చేరుకున్నది.

దైవదాసులు గుళ్ళపల్లి మోజెస్ చౌదరిగారి ఆధ్వర్యంలో ప్రకృతి అందాలొలికే విశాఖ నగరంలో నూతనంగా స్థాపించబడుచున్న మరో వేద పాఠశాల.

**నిర్వహించు కోర్సు** : 1) Diploma in Biblical Studies (D.B.S)

రెండు సంవత్సరములు (4సెమిస్టర్లు) - 10 వ తరగతి పాసైనవారికి

**ఈ కోర్సుకు అర్హతలు** : రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ, 18 సం॥ల పైన వయస్సు గలవారు .

**భోజనము, వసతి** : ఉచితం     స్త్రీలకు ప్రత్యేక వసతి.

**బోధనా భాష** : తెలుగు

వేద విద్య పూర్తిచేసిన పిదప ఆసక్తి పరులకు సంగీతం, కంప్యూటర్, ఆంగ్ల భాషలలో ప్రత్యేక శిక్షణ.

వేద విద్య పూర్తిచేసినవారికి సంఘ స్థాపన, సేవార్థమైన ప్రోత్సాహ మియ్యబడును.

**ప్రత్యేకతలు**

విద్యార్హతలు, వాక్యపరిజ్ఞానము, స్వదేశీ, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపకబృందం. వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము .

వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 30/- లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.

**ప్రారంభ తేది : జూన్ 25, 2007**

**M.Div. పూర్తిచేసి పెంతెకోస్తు ఉపదేశమును అందించగల అధ్యాపకులు కావలెను.**



వివరములకు :

రెవ. సిరిపురపు సైలస్ ప్రకాష్ M.Com., M.Div. (U.S.A), డైరెక్టర్
మరనాత వేద పాఠశాల, డోర్.నెం. 50-1-61/3, ఎ.ఎస్.ఆర్. నగర్,
సీతమ్మ ధార, విశాఖపట్నం - 530 013. సెల్ : 99495 90555

# మరనాత వేదపాఠశాల - విజయవాడ

*(Member - Asia theological Association)*

**(మరనాత విశ్వాస సమాజపు పరిచర్య)**

COME WITH A VISION     GO WITH A MISSION



సత్య సువార్త మార్పులేనిది కాని మారుతున్న కాలానికి అనుగుణంగా సువార్త పరిచర్య పద్ధతులలో మార్పు రావాలి. మారని దేవుడే ఈ సువార్త మహోద్యమములో మార్పు తెచ్చేవాడు. గత ఇరవై రెండు సంవత్సరాలుగా మరనాత వేద పాఠశాల యౌవనస్తులను సేవ, వాక్య తర్ఫీదులో దైవసేవకు, దేశసేవకు అక్కరకు వచ్చే యోధులుగా తీర్చిదిద్దుటలో ఉన్నతస్థాయికి చేరుకున్నది.

విద్యార్హతలు, వాక్య పరిజ్ఞానము, స్వదేశీ, విదేశీ సేవానుభవము కల్గిన అధ్యాపక బృందం, వ్యక్తిగత శ్రద్ధ, సహకారము. సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయమే మరనాత వేదపాఠశాల.


వేదాంత విద్యతోపాటు నేటి ఆధునిక తరానికి అవసరమైన సంగీతం, కంప్యూటర్ మరియు ఆంగ్ల భాషలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును.

18సం॥ల వయస్సు, రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ గలవారు అర్హులు.

***భోజనము, వసతి, బోధన : ఉచితము***
***స్త్రీలకు, దంపతులకు ప్రత్యేక వసతి కలదు***

| కోర్సులు | కాలపరిమితి | విద్యార్హతలు |
|---|---|---|
| D.B.S. | 2 సంవత్సరములు | 10 పాసైనవారికి |
| C.B.S. | 2 సంవత్సరములు | 10 లోపు వారికి |

వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు ప్రాస్పెక్టస్ అప్లికేషన్ నిమిత్తము రూ. 30/- పంపి, పొంది, పూర్తిచేసి జూన్ 10వ తేదిలోపు పంపవలెను.



**మరిన్ని వివరములకు :**

రెవ. జి. మోజెస్ చౌదరి M.A. (U.S.A.)
వ్యవస్థాపక అధ్యక్షులు
మరనాత విశ్వాస సమాజం, గాయత్రీ నగర్,
విజయవాడ-8. ఫోన్ : 0866 - 2481505

డైరెక్టర్
మరనాత వేదపాఠశాల, విజయలక్ష్మీ కాలని
డోర్ నెం. 54-1-7/22, మహానాడు రోడ్, విజయవాడ-7
ఫోన్ : 0866 - 2540898, 9885411521

**ప్రతి శనివారం ఉదయం 7:00-7:30 ZEE Telugu T.V. లో మరనాత దర్శనం చూచి దీవెనలు పొందండి**


థెరిస్మోస్
మే 2007


మాస్టర్స్
మే 2007

# వివాహము - విడాకులు

దైవచిత్తమని, పెద్దల అంగీకారముతో ఎంతో వైభవంగా వివాహం చేసుకొన్న జంటలు విడాకులగురించి విశ్వాసులు ఆలోచించి, లాయర్లను ఎందుకు సంప్రదించవలసిన వస్తుంది? పైరూపాన్ని, చెప్పుడు మాటలను నమ్మి సంఘంలో పేరు ప్రఖ్యాతులు చూసి, ఆర్థికంగా పరవాలేదు పైగా కులం కలిసొచ్చిందని నిర్ణయించుకొని పెండ్లి చేసుకొని, కోర్టు మెట్లు ఎక్కలేక, జీవితంలో ఆనందం లేక సతమతమౌతూ పైకి భక్తిగల భార్యాభార్తలుగానే కనబడుతూ మానసిక వేదనకు గురి అవుతున్న క్రైస్తవ కుటుంబాలు ఎక్కువగానే కనబడు తున్నాయి. ఒకే కుటుంబంలో కలిసి ఉంటూ విడివిడిగా జీవితాలను గడుపు తున్నవారు కూడా లేకపోలేదు.

**కారణాలు**

విడాకులకు కారణాలను అన్వేషిస్తే... చెప్పిన మాటలు వినట్లేదు, గౌరవించట్లేదు, వేధింపులు, ఇంట్లో పనులు చేయడంలేదు, ఎప్పుడు చీటికి మాటికి చికాకు, కోపం, దేవుని సేవకు సహకరించడంలేదు, ఆశించినంత ఆధ్యాత్మిక పరిపక్వత లేకపోవడం, పిల్లలు పుట్టకపోవటం, నపుంసకత్వం, శాడిస్టు తత్వం, అప్పులు, అనారోగ్యం, బాధ్యత లేకపోవడం, అనుమానం, మరొకరితో ప్రేమకలాపాలు, దూరంగా నివసించటం, ఉద్యోగం రాకపోవడం, ట్రాన్స్‌ఫర్ అవకపోవడం, కట్నం పూర్తిగా ఇవ్వలేకపోవడం, అత్త ఆడపడుచుల వేధింపులు, మనస్పర్థలు పెండ్లికిముందు ఉన్నటువంటి అందం పెండ్లి తరువాత లేకపోవడం, పెండ్లికి ముందు ముఖ్యవిషయాలను తెలుసుకోలేక పోవడం, వాక్యానుసారమైన వైవాహిక జీవిత విలువలు తెలియకపోవడం, "పలానా దానిని బట్టి మాత్రమే" చేసు కున్నాను అనే దృక్పదం తీసివేసుకోలేక పోవడం, శారీరక, మానసిక, ఆధ్యాత్మికంగా సరైనఎదుగుదల అభివృద్ధి లేకపోవడం, దేవుని స్వరూపములో భార్యాభర్తలు ఇద్దరు సరిసమానంగానే సృష్టించబడినారు అని గుర్తించలేక పోవడం, వైవాహికంలో విడిచిపెట్టడం - హత్తుకోవటం - ఏకశరీరం అనే కీలక అంశాలు జీవితంలో అన్వహించుకోలేక పోవడం, ఒకరిని ఒకరు గౌరవించు కొంటూ దేవుని విలువలో నడవలేక పోవడం, విశ్వాసి



అవిశ్వాసిని పెండ్లి చేసుకోవడం, నమ్మెక్రైస్తవ సిద్ధాంతాల్లో బేదాలు ఉండటం, దర్శనంలో విభేదాలు, వివాహం నిత్యం కలిసి ఉండటానికి చేసిన ఒడంబడిక అని గుర్తించలేకపోవడం... మొదలగు కారణాలచే విడాకులు కోరుతున్నారు అయితే వీటిల్లో మార్పు తీసుకొని రాలేమా? విడాకులే మార్గమా?

**అనుమతి**

వ్యభిచార కారణాన్నిబట్టి మాత్రమే విడాకులు అనుమతించబడ్డాయి. యేసు ప్రభువు మత్తయి 5:31-32, 19:9 లో నొక్కి చెప్పాడు. వ్యభిచార కారణాన్నిబట్టి కాకుండా మరి యే ఇతరకారణాలను బట్టి విడాకుల గూర్చి తలంచకూడదు. విడాకులకు బైబిలుకు విరోధం. విడాకుల గూర్చి బైబిల్లో అతి తక్కువగా ప్రస్తావించబడింది. కాబట్టి మనం కూడా అతి తక్కువగానే మాట్లాడటం, అసలు నిశ్శబ్ధంగా వుండటం మంచిది.

వివాహబంధాన్ని తెంచడం, విడాకులంటే దేవునికి అసహ్యం (మలాకీ 2:16). ఆదిలో విడాకులు లేవు. ఇద్దరు వేరువేరుగా ఉండాలని దేవుని ఉద్దేశ్యం కాదు. ఇద్దరు ఒకటే శరీరంగా కలిసి జీవించాలని సృష్టి ఆరంభంలోనే దేవుడు నిర్ణయించాడు (మత్తయి 19:3-5, మార్కు 10:6-9). మన సొంత సమస్యలతో, ఆలోచనలతో దేవుని ప్రణాళికను బ్రద్దలు చేయకూడదు.

భార్యా భర్తలు కలిసి ఉండాలన్నదే దేవునిచట్టం. అయితే హృదయ కాఠిన్యాన్ని బట్టి విడాకులను మోషే అనుమతించాడు (మత్తయి 19:8, మార్కు 10:2-5). విడాకులుపొంది మరొకర్ని పెండ్లి చేసుకుంటే వారిని యేసుప్రభువు వ్యభిచారులతో పోల్చాడు (మార్కు 10:10-12). కాబట్టి విశ్వాసి విడాకులను కోరటం అనేది దైవ చిత్తం కానేకాదు.

ఇద్దరిలో ఒకవ్యక్తి మరణిస్తే పునర్వివాహం చేసుకొనవచ్చు ( రోమా 7:2-3). వయస్సు వచ్చినపిల్లలు ఉండి, వయస్సు మీద పడినతర్వాత మళ్ళీ పెండ్లి చేసుకొనుట మంచిదికాదు (1కొరింధీ 7:39). ఒకవేళ పరిస్థితులను బట్టి మళ్ళీ పెండ్లి చేసుకోదలచినయెడల అనుభవస్తులైన విశ్వాసులను మాత్రమే పెండ్లి చేసుకొనుట మంచిది. (1కొరింధి 7:38).

కఠిన హృదయుల నుండి విడాకులు పొందిన తర్వాత మనసులో నెమ్మది ఉంటుంది. విడాకులు పొందినపిదప ఇతరులతో కలివిడితనం తగ్గటం, మనసులో అశాంతి అల్లుకోవడం, ఒంటరి జీవితమే మేలుగా బావించటం, కృంగుదలకు లోనుకావటం జరుగుతుంది. తద్వారా ఎన్నో క్రొత్త క్రొత్త సమస్యలు పుట్టుకొస్తాయి. మళ్ళీ పెండ్లి చేసుకున్న పుటికి రెండవ భర్త/ భార్య దగ్గర ఆశించినంత ప్రేమ, ఆప్యాయత, ఆదరణ దొరకక పోవచ్చు.

**ప్రభావాలు**

మరణమే వివాహాన్ని వేరుపరచాలి అనే దానికి విభిన్నంగా వివాహజీవితం

నీవనుకున్నట్లు నడవకపోతే ఎప్పుడైన ముగించవచ్చు అని పిల్లలకు నేర్పించే వారుగా తయారవుతారు. విశ్వాసులు విడాకులు కోరితే దేవునిగూర్చి హేళనగా మాట్లాడేవారు ఎక్కువవుతారు. పిల్లలపై ప్రభావం నిలిచిఉంటుంది. విడాకులు పొందినవారిని ప్రజలు అపవిత్రులుగా ఎంచుతారు. అధికారాన్ని తిరస్కరించటం ద్వారా జ్ఞానం తరిగిపోయి పరిచర్య సామర్థ్యం కూడా అడుగంటిపోతుంది. వయస్సు మళ్ళిన పిల్లల జీవితాలు గంధరగోళంగా తయారవుతాయి. తల్లిదండ్రులపై పిల్లల మనసులో అగౌరం ఉంటుంది. తల్లిదండ్రుల ప్రేమ, ఆధరణ, కాపుదల నుండి పిల్లలు అనాధలైపోవడం. విడాకుల మూలంగా ఆత్మహత్యకు కూడా సైతానుడు ప్రేరేపిస్తాడు.

కుటుంబంలో సమస్యలు ఉంటాయి ఉండాలి, వస్తాయి కూడాను. మనం చెక్కుడు పడని ముడి వజ్రాలం. దేవుడు గరుకు ప్రదేశాలను చెక్కి బహుముఖ వజ్రాలుగా తయారుచెయ్యడానికి సమస్యలను వాడుకుంటాడు. కుటుంబంలో సమస్యలురాగానే విడాకులే శరణ్యం అని తలంచకండి. దేవుడు ప్రతి పరిస్థితిని అనుకూలపరుస్తాడు. ఓపికతో నిరీక్షించటం అలవరుచుకోవాలి. సత్ఫలి తాలను చవిచూచినపుడు ఆనందము నకు హద్దులుండవు. తొందరపడి తప్పుడు నిర్ణయాలు చేసుకోవద్దు. జటిలమైన సమస్యలకు బైబిలు మంచి సమాధానం. ప్రార్ధనాపూర్వకంగా సరిచేసుకోవాలి. సంఘకాపరి, నమ్మకమైన స్నేహితుల సలహాలు కూడా అంగీకరించాలి. నేటి క్రైస్తవ సంఘం ఫ్యామిలీ కౌన్సలింగ్ తరగతులను నిర్వహిస్తే మంచిఫలాలను ఇచ్చే చెట్టులను పెంచినట్లే. ఆదర్శవంత మైన కుటుంబంగా దేవుడు మిమ్ములను దీవించునుగాక!

(మలాకీ 2:13-17, మత్తయి 5:32, 19:3-12, మార్కు 10:11-12, లూకా 16:18, రోమా 7:2,3, 1 కొరింధి 7:39 ధ్యానించండి)

## ఏప్రిల్ నెల గ.ను.క ఆల్‌కరెక్టుగా జవాబులు వ్రాసిన వారిపేర్లు

శ్రీమతి. హెచ్.సరళమ్మ–గిద్దలూరు, ఎస్.జోనాతాన్ మాథ్యూస్–ఒంగోలు, శ్రీమతికె.కనకమ్మ–హన్మకొండ, బి.కెంపు రత్నకుమారి –హన్మకొండ, శ్రీమతి.బి.ఆనిమేరి–హైదరాబాద్, వి.జడ్సన్–కేసముద్రం, శ్రీమతి టి.దీనమ్మక్రిష్టాఫర్ – వరంగల్, బి.మాధవి అశోక్–పర్కాల, జి.పాల్– కలశపాడు, శ్రీమతి యం. ఝాన్సీ శాంతకుమార్– వరంగల్, జి.రిబ్కమ్మ–కలసపాడు,బి.రెజీనా–నెల్లూరు,

ఒక్క తప్పుతో వ్రాసినవారు: వై.ఎస్తేరమ్మ, కె మణిక్యమ్మ, కె.శెశీల్యా–కంచికచర్ల, శ్రీమతి. హెచ్.ఫ్లారెన్సమ్మ– చినదోర్నాల, యం.స్వర్ణలతా ఎంజల్–కర్నూలు.



యెడతెగక ప్రార్థన చేయుడి.

# ప్రార్థన వేదిక



1. వై. జార్జిబెన్ని - హిందూపూర్
కుమారుని ఆరోగ్యం కోసం
2. పి.జి.ప్రేమాకర్‌రావు-నర్సీపట్నం
ఆరోగ్యం కోసం
3. యం.సుందరరావు- హైదారాబాద్
మా కుటుంబము క్షేమం కోసం
4. డి.ఝాన్సీకుమారి- మానికొండ
నా కుటుంబము క్షేమంకోసం
5. సునీత- విశాఖపట్నం
ఆర్థిక సమస్యల విముక్తి తకోసం
6. యం.లీలమ్మ - జమ్మలమడుగు
ఆరోగ్యం, సేవ కోసం
7. జె. సత్యనాథం - తిరుపతి
కుమార్తె ఎంసెట్ ఏగ్జామ్స్ కోసం
8. ఆర్.వెంకయ్య- నెల్లూరు
నా ఆరోగ్యం, పిల్లల కుటుంబాల కోసం
9. కె.విజయ్‌కుమార్- ఒంగోలు
కుటుంబం కోసం
10. జార్జి.డి. రేపల్లె
కుటుంబసభ్యుల కోసం
11. డి.కె.జైన్ సుధేవి- జమ్మలమడుగు
ఆరోగ్యం కోసం
12. ఆలూరి కృపానందం- పొదిలి
కుటుంబసమస్యల కోసం
13. యానీజోసఫ్ - విశాఖపట్నం
ఏంజల్, జాషువాల చదువుల కోసం
14. కె.జె. లూథర్‌పాల్ - గుంటూరు
కుమార్తె, కుమారుని కోసం
15. జాన్ సుబ్రమణ్యం- ఖమ్మం
తమ్ముని మనవడి ఆరోగ్యం కోసం
16. జి. గ్రేసమ్మ - గుంటూరు
మోకాళ్ళ నొప్పులు స్వస్థత కోసం
17. డి.రాజశేఖర్- మదనపల్లి
నీటియెద్దడినుండి విడుదలకోసం
18. టి. పుష్పలత - మైదుకూర్
ఉద్యోగముల కోసం
19. యం. శాంతమ్మ - నల్గొండ
ఆరోగ్యం, బిడ్డల రక్షణ కోసం
20. సువర్ణ - వేమూరు
కుటుంబసమస్యల విముక్తి కోసం
21. కె. ప్రేమరూతు - గుంటూరు
వివాహం, ఉద్యోగం కోసం
22. గంగిరెడ్డి లక్ష్మీదేవి - పెదగంట్యాడ
కుటుంబసమస్యల విముక్తి కోసం
23. ఇమ్మానుయేలు - హన్మకొండ
ఆర్థిక సమస్యలు తీరుట కొరకు
24. కె. నాగమ్మ - కర్నూలు
ఆరోగ్యం కోసం
25. వెంకటేశ్వరావు - చల్లపల్లి
తండ్రి మారుమనస్సు,మా చదువులకోసం
26. యం.దేవకరుణ- కరీంనగర్
ఆరోగ్యం కొరకు
27. బి. ప్రేమలీల - బాపట్ల
కాళ్ళ నొప్పుల స్వస్థత కోసం
28. కె. రత్నం - కర్నూలు జిల్లా
రుణం తీసుకున్నవారు తిరిగి ఇచ్చునట్లు
29. ఘంటశాల యాకోబు - మచిలిపట్నం
ఆరోగ్యం , కుమార్తె ఆరోగ్యం కోసం
30. కె. సుశీల దేవానందమయం - ఖమ్మం
కుమారుని ఉద్యోగం కోసం

# భార్యను ఎలా ప్రేమించాలో బైబిలు ఏమి చెబుతోంది



శ్రీమతి లిల్లీ భాస్కర్

**1. ఆదాము :** దేవుడైన యెహోవా ఆదామునకు గాఢ నిద్ర కలుగచేసి అతడు నిద్రించినప్పుడు అతని ప్రక్కటెముకలలో ఒక దానిని తీసి ఆచోటును మాంసముతో పూడ్చివేసెను. తరువాత దేవుడైన యెహోవా తాను ఆదామునుండి తీసిన ప్రక్కటెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదామునొద్దకు తీసికొని వచ్చెను. (ఆ.కా2:21,22) కాబట్టి పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును. వారు ఏక శరీరమైయుందురు. (ఆ.కా 2:24) దేవుడు చెప్పిన ఈ మాటలను క్రీపూ 1446 - 1406 మధ్యకాలములో మోషే దేవుని చిత్తాన్ని మరొకసారి తెలియపరచెను.

అంటే ఆదాము గాయపరచబడి ప్రక్కటెముక దేవునిచే తీయబడెను. దానితో స్త్రీని నిర్మించి ఆదామునొద్దకు తీసికొని వచ్చి సాటియైన సహాయము కొరకు ఆదామునకిచ్చెను. దేవుడే ఆపని చేసెను గనుక రక్తము చిందించకుండ బాధ లేకుండా చేసియుండవచ్చు.

**2. యాకోబు :** ప్రేమించిన రాహేలును భార్యగా పొందుటకు ఏడు సంవత్సరములు కొలువు చేసి దాసునిగా, పాలేరుగా ప్రయాస పడి తన మేనమామ ఆజ్ఞకు లోబడి విధేయుడై ఊడిగము చేసి బార్యను పొందుటకు తహతహలాడెను. కాని ఆచారప్రకారము పెద్దకుమార్తెయైన లేయానిచ్చి పెండ్లిచేసెను. అందువలన మరొక ఏడు సంవత్సరములు ఊడిగము చేసి రాహేలును భార్యగా పొందెను. (ఆ.కా 29:18-20).

**3. దావీదు :** సౌలు రాజు ఫిలిష్తీయుల చేత దావీదుని పడగొట్టవలెనని ఉద్దేశము కలిగినవాడై ఓలిని కోరక వందమంది ఫిలిష్తీయుల ముందోళ్ళను కోరుచున్నాడని కబురు పంపినప్పుడు సౌలు రాజునకు అల్లుడు కావాలని కాంక్షతో గడువు దాటకముందే ధైర్యసాహసాలు కలిగి, పట్టుదలతో ప్రాణాలకు తెగించి రెండు వందలమంది ఫిలిష్తీయులను హతమార్చి మీకాలుని భార్యగా పొందెను. (1సమూ 18:25-27).

**4. ఒత్నీయేలు :** హెబ్రోనులో నున్న కిర్యత్సేఫేరు అను ఊరుని ముట్టడించి అక్కడ ఉన్న అనాకీయ వంశీయులను వెళ్ళగొట్టే అచట నివసిస్తున్న రాక్షస దేహులను తరిమి ఆ ఊరును స్వాధీనపరచు కొనుటకు ఎంతో బల పరాక్రమాల్ని చూపి ప్రాణాలకు తెగించి విజయుడై కాలేబు కుమార్తెయైన అక్సాని వివాహము చేసి కొనెను. (యెహోషువ 15:13-17) (న్యాయా 1:8-13).

నూతన నిబంధనలో సంఘమనే వధువు ఏవిధముగా నిర్మిచబడిందో ఆ వధువు సంఘము కొరకు వరుడు ఏమి చేశాడో ధ్యానిద్దాము.

**5. రక్షకుడైన యేసు :** తండ్రి స్వరూపము కలిగినవాడై తండ్రితో సమానముగా కూర్చుండక మనుష్యుని పోలికగా పుట్టి దాసుని స్వరూపమును ధరించుకొని తన్ను తాను రిక్తునిగా చేసికొని మరణము పొందునంతగా తగ్గించుకొని వధువు సంఘము కోసము మన యేసయ్య కొరడాలతో కొట్టబడి, బళ్ళెములతో పొడవబడి, చేతుల్లో కాళ్ళల్లో బళ్ళెములతో గుచ్చబడి తలపై ముండ్ల కిరీటము పెట్టినపుడు ధారలుగా చిందించిన రక్తముతో మనల్ని కొనుక్కొని తన సొత్తుగా చేసికొన్నాడు. ప్రక్కలో పొడవబడిన బళ్ళెపు పోటుతో సంఘము (వధువు) నిర్మించబడెను.

పురుషులారా మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి కళంకమైనను, ముడుతయైనను అట్టిది మరేదైనను లేక పరిశుద్ధముగాను, నిర్ధోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన ఎదుట నిలువ బెట్టుకొనవలెనని వాక్యములో ఉదక స్నానము చేత పవిత్ర పరచి పరిశుద్ధపరచుటకు తన్నుతాను అప్పగించుకొనెను. అటువలె పురుషులు కూడ తనసొంత శరీరములను వలె తమ భార్యలను ప్రేమింప బద్ధులైయున్నారు. (ఎఫెసి 5:25-28) క్రీస్తు సంఘమునకు శిరస్సైయున్న లాగున పురుషుడు భార్యకు శిరస్సైయున్నాడని నూతన నిబంధన జనులగు ఎఫెసి (5:23) సంఘానికి అపొస్తలుడైన పౌలు తెలియచేసెను.

చూశారా ప్రియులారా మన పితరులైన ఆదాము, యాకోబు, దావీదు, ఒత్నీయేలు యేసయ్య ఏలాగు త్యాగముచేసి, ప్రేమించి, భార్యల్ని (వధువుని) పొందుకొన్నారో ధ్యానించాముకదా. ప్రతి మనిషికి శిరస్సు ఉండి, శిరస్సులోను చిన్న మెదడునుండి వచ్చిన ఆజ్ఞల ప్రకారము నడుచుకొన్నట్లు, స్త్రీకి శిరస్సైన పురుషుని నుండి విచ్చిన ఆజ్ఞను స్త్రీవినాలని, సంఘము (స్త్రీ+పురుషులు) నకు శిరస్సైన క్రీస్తు నుండివచ్చిన ఆజ్ఞలను సంఘము విని నడచుకోవాలని దేవుని ఆజ్ఞ. ఈ మాటలనుమట్టి శిరస్సుని, మొండెమును (శరీరమును) వేరు చేయుట ఎంత కష్టము స్త్రీ పురుషులను వేరుచేయుట కూడ అంతే కష్టమని తెలియుచున్నది. మరొక ముఖ్యవిషయమేదనగా శరీరమును (మొండెము) విడిచి శిరస్సు ఒక్కటి ఏమియు చేయలేదని అలాగే శిరస్సుని విడిచి శరీరము ఒక్కటే ఏమిచేయలేదని మనము గ్రహించవలసిన సత్యము. గనుక శిరస్సు శరీరము కలిసిఉండి ఏలాగు జీవిస్తున్నారో అట్లే స్త్రీపురుషులు కలిసి ఉండాలని సంఘము క్రీస్తుతో సదా జీవించాలని అదే వారి దేవుని యొక్క సంకల్పము.

ఆడది బలహీన ఘటమని సాతానుచే మొదటి మోసగించబడి శిక్షించబడిందని అనుకొంటారు. అయితే శిక్షించబడిన పురుషుడు ఈ విషయాన్ని మరువకుండా "క్రీస్తు మన కొరకు బాధపడి మనము తన అడుగుజాడలయందునడచు కొనునట్లు మనకు మాదిరి యుంచిన" (1పేతురు 2:21) ఆ అడుగు జాడలలో నడుస్తూ ముందుకు సాగిపోవాలి.

యువ స్పందన

# జీవిత గమ్యము

శ్రీమతి యస్. వివేకవతి

**పక్షిరాజు యౌవనమువలె నీయౌవనము క్రొత్తదగుచుండునట్లు మేలుతో నీ హృదయము తృప్తి పరచుచున్నాడు. కీర్తనలు 103:5. పవిత్రగ్రంథమైన బైబిల్‌నందు తాను సృజియించిన ఈ మానవునికి నిజజీవితంలో ఏర్పరచబడిన అన్ని దశలయందును అనగా బాల్య, యవ్వన, కౌమార, వృద్ధాప్యములందును తండ్రియైన దేవుని చిత్తమొకటి ఏర్పరచబడి ఉంటుందని ఆయనతాను ఏర్పరచిన వ్యక్తుల, భక్తుల. జీవిత సంఘనల ద్వారా తండ్రి చిత్తం నెరవేర్పు అనేది. మనకు తేటతెల్లముగాకానవచ్చు చున్నది.**

ప్రసంగి తన గ్రంథములో నీబాల్య దినములయందే సృష్టికర్తను జ్ఞాపకమునకు తెచుకోమన్నాడు. తరువాతి దశ యౌవనదశ. బాల్యదశను నాటిన అంకురాలు, ఎదిగి, పరిష్టిమై, పాదుకొని, ఫలభరితంకావలసిన దశ. నిన్ను సృజియించిన వాని లక్ష్యం నలుదిశల వ్యాప్తి చేయడానికి నీకివ్వబడిన యౌవనదశ చాలా ప్రాముఖ్యమైనది. అందుకే యౌవన దశయందు తన కాడి మోయుట నరునికి మేలు అని బైబిల్ గ్రంధ రాజము ప్రబోధిస్తున్నది.

యౌవనులు బలము కల్గి గొప్ప కార్యములు చేయుదురు. ఇది యువకుల కియ్యబడిన ప్రత్యేక లక్షణం. వారు మూల స్థంభముల వంటివారు. అందుకే ఓ క్రైస్తవ యువకా నిజమంతయు గనుమా ! నీ బ్రతుకంతా మారుట మేలు కోరుము. జీవమునే ! అన్న మన పెద్దలు పొగిడిన క్రీస్తు నామామృతము కీర్తించుచూ వ్రాసిన గీతములోని అర్ధం పరమార్ధం తెలుసుకో ! క్రీస్తు ధరించి, ఆయన బోలినడువుము.

**జీవితగమ్యం :** తప్పిపోయిన కుమారుడు తాను యవ్వనదశలో తీసుకొన్న నిర్ణయాలు ఏ దారిన తనను నడిపించాయో, ఎంత నాశనమునకు దారి తీసాయో, చిన్నప్పటి నుండి ఉగ్గుపాలతో నేర్చుకున్నాడు. ఆ కుమారుని తండ్రి ఎదురు చూచిందీ, సమయమంతా వెచ్చించిందీ. ఆ కుమారుని కోసమే ! నవయువకా నీ జీవిత మార్గంలో. నీ నిర్ణయం జాగ్రత్త సుమా ! మిమ్ములను దూరదేశం తీసుకుని పారపోవడం సైతానే వలఐతే "తన బిడ్డలను రక్షించుకునే శక్తిమంతుడు. మీ పరలోకతండ్రి అందుకే మీ గురి క్రీస్తే. నవనాగరికత ఉట్టిపడే ఈ సమాజంలో నీ నిర్ణయాలు. స్థిరచిత్తంవైపు నైతిక విలువలవైపు త్రిప్పుకోవడమనేది సవాలుతో కూడినదే ! అందుకే ముందు నీ ప్రవర్తన అంతటిలో ఆయన అధికారానికి ఒప్పుకోవాలి. ఆయన మార్గముల వైపు నీ పయనం దారితీయాలి. ఆయన అధికారమును ఒప్పుకోవడం అంటు నీ గురి క్రీస్తు కావాలి.



అందుకే పౌలు భక్తుని వచనాలను మరోమారు గుర్తుంచుకోవలసిన అవసరమున్నది. మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడముట్టించితిని. విశ్వాసము కాపాడుకొంటిని. అని చెప్తూతూ తిమోతికి ఇలా వ్రాస్తున్నాడు. నీవు నీ యౌవనేచ్ఛల నుండి పారిపొమ్మని. అవును యువకా! నీ విశ్వాసం కాపాడుకో నీ గురివైపు పరుగెత్తడానికి. యౌవనేచ్ఛల నుండి పారిపోయి, నీతిని, సమాధానమును ప్రేమను వెంటాడు. వెంటాడే ధైర్య సాహసాలు నీకివ్వబడ్డాయి. గురి చూచుకొని పరుగెతే దారిలో నీవేమైపోయినా ఫర్వలేదు అన్న నిర్ణయానికి రావాలి. షద్రక్, మేషక్, అబెద్నగోల నిర్ణయమే నీ నిర్ణయం కావాలి. 'మేము సేవించుచున్న దేవుడు మండుచున్న ఈ అగ్ని గుండం నుంచి తప్పించి, రక్షించగల సమర్ధుడు. రక్షింపకపోయిననూ ఈ దేవతకు మేము నమస్కరించం." ఎంత గొప్ప సాక్ష్యం ! ప్రియ యువకా, ఆ చైతన్యం నేటి యువకుల సొంతంకావాలి.

**మేలుతో నీ హృదయం సంతృప్తి పరచును :** పక్షిరాజు యవ్వనంవలే మేలుతో నీ హృదయాన్ని సంతృప్తి పరుస్తానన్నాడు. పశ్చిమదేశాలలో ఉండే అడవులలో ఉండే పక్షిరాజుకు నెత్తిన కిరీటంలా ఉండే ఆ జూలు కాలానుగుణంగా రాలిపోతూ, దానిస్థానే క్రొత్తది సంతరించుకుంటూ ఉంటుంది. నిత్య నూతనత్వమే నీకిస్తానని వాగ్ధానం చేసాడు. నిశితదృష్టితో పైపైకి ఆకాశపుటంచులదాకా, ఎగురగలిగిన రెక్కలబలం నీ సొంతం చేస్తాడు. లెబానోను దేవదారు. ఆయన నాటిన వాటి సౌందర్య బలసంపదే నీకిస్తానన్నాడు. అయితే ఆయన నిన్ను మేలులతోనే తృప్తిపరుస్తాడు. అటువంటి సిద్ధపాటు. ఆయన రెక్కల క్రింద నీవు విధేయతకల్గి ఉండాలంటే నీకుటుంబం, నీ సంఘసహవాసం. నిన్ను మాదిరిగ తీర్చి దిద్దుతుంది. క్రీస్తు సహవాసులతోనే నీ సహవాసం ఉండాలన్న మన పౌలుమాటల ప్రకారం దేవుని బిడ్డల సహవాసంకు దూరం కాకుండా ఉండాలని ఆశ పడుండాలి.

ఓసారి ఓయువకుడు ఎల్లప్పుడూ దైవసహవాసంలో పాల్గొంటూ కొన్నాళ్ళయిన తరువాత, ఆ సహవాసానికి దూరమయ్యాడు. అయితే అది గమనించిన ఆ దైవజనుడు. ఆ యువనికి ఇంటికి వెళ్ళారు. ఓరోజు ఉదయాన్నే ఆసమయంలో ఆ కుర్రవాడు చలిమంట వద్ద చలికాచుకుంటున్నాడు. నెమ్మదిగా ఈ దైవజనుడుకూడ ఆ యువని ప్రక్కన చలి కాగుతూ, మాటలో మాట కలిపి ఏం నాయనా, సహవాసానికి రావడం లేదు? అని ప్రశ్నించారు. వెంటనే ఆ యువకుడు, "నాకు నచ్చలేదు, నేను రాలేదు" అని జవాబిచ్చి యధావిధిగ చలి కాచుకుంటూనే ఆ మండుచున్న అగ్నిలోంచి ఓ నిప్పుకణికతీసి ప్రక్కన పెట్టారు. సరేకొంత సేపయ్యాక అది బొగ్గుగా, నల్లగా, మసిగా, మారిపోయింది. ఇక ఆ దైవజనుడు లేస్తూ నాయనా ! ఆ మసిబొగ్గును మరల ఆ మండే అగ్నిలో పడవేయుసుమా ! అని చెప్పి మరోమాట చెప్పకుండా వెళ్లిపోయారు. ఆ యువకుడు. నిర్లక్ష్యంగానే చూస్తూ. ఆ బొగ్గును మండే అగ్నిలో పడవేసాడు. ఆశ్చర్యం. మరల అది మండుతూ అగ్నిగా మారింది ! వెంటనే ఆ యువకునికి జ్ఞానోదయమయింది. సహవాసం లేకనేనివా ఆలోచిసస్తా అగమ్యగోచరంగా మారాను. మసిబొగ్గులా మరలా ఆ దైవసహవాసానికి చేరితే నీ శక్తివంతమైన అగ్నికణంగా, మారుతానన్న సత్యాన్ని నాకు దైవబోధకులు ఎంతచక్కగా నాకుబోధించారు ? అని మనసులోనే అతనికి కృతజ్ఞతలు తెల్పాడు

*(మిగతా వచ్చే సంచికలో)*

# బైబిలు సిద్ధాంత సత్యాలు



## మానవుడు - దేవుని సృష్టి

*"దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను, పురుషునిగాను వారిని సృజించెను" ఆది. 1:27.*

*"నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు? నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు?" కీర్తన 8:4.*

**మానవుడెవరు? అతని పుట్టుపూర్వోత్తరాలేమిటి? అతడు ఈ పుడమిపైకి వచ్చిన విధమేది? అతని ఉనికియొక్క ఉద్దేశమేమి? మరణము తర్వాత మరొక జీవితమున్నదా? భవిష్యత్తులో మానవుని గమ్యమేమి? ఇవి మన మనుసులో మెదిలెడి ప్రశ్నల పరంపర. వీటికి సమాధాన మివ్వవలసియున్నది.**

**దేవుడు తన ప్రత్యక్షతద్వారా పై ప్రశ్నలకు సమాధానముల ననుగ్రహించెను. మానవుని పుట్టుపూర్వోత్తరాలు అతని జీవితోద్దేశము మరియు అతని నిత్యగమ్యమును గూర్చి దేవుని పరిశుద్ధ వాక్యము వివరించుచున్నది. ఈ క్రింది వాటిని గూర్చి లేఖనములు తేటగా బోధించుచున్నవి.**

### 1. మానవుడు దేవుని పోలికలో సృజింపబడెను

1. దేవుడే మానవుని సృష్టికర్త. ఆదికాండం 1:26-27, 5:2, ద్వితీ. 4:32; యోబు 10:8-9; యెషయా 45:12. ఆదికాండములోని సృష్టి వృత్తాంతములో దేవుని పేరు "ఎలోహీమ్" అని చూపబడినది. ఇది బహువచనము. మానవుని సృజించడములో పరిశుద్ధ త్రిత్వముగా దేవుడు పనిచేసినట్లు ఆదికాండము 1:26,27 ద్వారా మనకు తెలియుచున్నది.

2. దేవుడు తాను పూర్వము సృజించిన నేలనుండి మానవుని భౌతిక శరీరమును సృజించెను. ఈ ప్రకారముగా దేవుడు తొలిమానవుడైన ఆదామును సృజించెను. ఆదాము శరీరములోని ఒక భాగమును తీసుకొని అతనికి సాటియైన సహాయముగా దేవుడు హవ్వను



సృజించెను. ఆది 2:7; 18: 20-22; 3:19; 1 తిమోతి 2:13.

3. మానవుని భౌతిక భాగమునకు సంబంధించని జీవము మరియు ఆత్మను దేవుడు తన జీవవాయువు ద్వారా సృజించెను. ఆది. 2:7; యోబు 33:4; యెషయా 42:5. భౌతికముకాని మానవుని భాగమునకు జీవము మరియు ఆత్మ అనెడి పదములు వాడబడినవి. కొన్నిసార్లు జీవమనియు, మరికొన్నిసార్లు ఆత్మ అనియు వాడబడి ఈ రెండింటి తారతమ్యమును నిర్ధారించుటకు వీలుపడకుండును. "ఆత్మ" యనునది చురుకైనదియు, సూచనలిచ్చునదియునై యుండి ఆంతర్యపు స్థితిని గూర్చి తెలుపును. "జీవము" అనే దాని ద్వారా, భావోద్రేకములు, గుణగణములు, ఇతర లక్షణములు బయలుపడును.

4. దేవుడు తన పోలిక చొప్పున, తన స్వరూపములో మానవుని సృజించినాడు. ఆదికాండం 1:26-27; 5:1-2, 9:6, 1 కొరిం. 11:7, యాకోబు 3:9. దేవుని పోలిక చొప్పున, దేవుని స్వరూపములో మానవుడు ఉన్నాడు అను దానికి భావమేమనగా మానవునికి దేవునితో సంబంధమున్నది. అతడు "ఒక వ్యక్తియై" యున్నాడు. నీతి, పరిశుద్ధత, ప్రేమ అనెడి దేవుని నైతిక గుణలక్షణములను కొంతమేరకు అతనిలో ఉన్నవి. బాధ్యతతో కూడినవాడుగా అతడు సృజింపబడినాడు. ఎల్లకాలము అతడు జీవించు వ్యక్తిగా ఉండును, అనెడి విషయములు మనకు తెలియుచున్నవి.

దేవుడు ఆత్మ గనుక, "దేవుని స్వరూపము అనునది మానవుని ఆత్మకు వర్తించును. అయినను మానవుని శరీరము యొక్క ప్రాముఖ్యత లేకపోలేదు. శరీరమునందు అతడు ఇహలోక జీవితమును జీవించవలసినవాడై యున్నాడు. విమోచింపబడిన మానవుని శరీరములో పరిశుద్ధాత్మ నివసించును. మరియు రాబోవు జీవితమునందు పరిశుద్ధులు నూతన, శాశ్వత, మహిమగల, ఆధ్యాత్మిక శరీరమును కలిగియుందురు. దేవుని కుమారుడు మనుష్య కుమారుడైనప్పుడు అతనికి ఒక శరీరము సిద్ధపర్చబడెను. హెబ్రీ. 10:5-7.

త్రిత్వమునందలి రెండవ వ్యక్తి ననుసరించి, ప్రత్యేక రీతిగా "దేవుని స్వరూపము" అనునది రూపొందించబడినట్లు అగపడుచున్నది. రోమా. 8:29, ఫిలిప్పీ. 3:21, 1 యోహాను 3:2.

### 2. మానవుడు ఒక వ్యక్తిగా రూపించబడెను

***1. సృష్టింపబడిన మానవుని స్థితి.***

(ఎ) దేవునిచే సృజింపబడిన మానవుడు యదార్ధవర్తనుడును, మంచివాడునై యుండెను. తాను సృష్టించిన సమస్తము మంచిదైనట్టు దేవుడు చూచెను. ఆదికాండం 1:31. "దేవుడు మానవుని యదార్ధవంతునిగా సృజించెను''. ప్రసంగి 7:29. మొదట మానవుడు నీతిమంతుడుగా, నీతిజ్ఞానము గలవాడుగా ఉండెను.

(బి) తాను సృజింపబడినప్పుడు మానవుడు పవిత్రుడుగా, పరిశుద్ధుడుగా, పాపరహితుడుగా ఉండెను. అంతర్గర్భితమైన పరిశుద్ధత అతనికుండెను. అతని నడవడి పరీక్షకు నిలుచునపుడు సహితము ఇట్టి పరిశుద్ధత అతనిలో ఉండెను. ఆదికాండం 2:17.

(సి) సృష్టించబడిన మానవుడు తన్నుగూర్చిన జ్ఞానముగల వ్యక్తిగా ఉండినాడు. అతడు సాంఘికపరమైన వ్యక్తి. ఇతర ప్రాణులతో అతడు కలసి యుండి వాటిని ప్రేమించగలడు. ఆది. 2:18-20. 3:1. అతడు దేవుని నమ్మి ఆయనను ప్రేమించగలవాడుగా ఉండెను. ఆది. 3:2.

(డి) శాశ్వతమైన వ్యక్తిగా మానవుడు సృజింపబడినాడు. మొదటి తల్లిదండ్రులు ఎల్లకాలము జీవించు వ్యక్తులుగా ఉండిరి. వారి సంతానము కూడా పుట్టినది మొదలుకొని ఎల్లకాలము జీవించవలసినవారై యుండిరి. కీర్తన 21:4, ప్రసంగి 12:7, దానియేలు 12:2, మత్తయి 25:46, 1 తిమోతి 4:8, 1యోహాను 2:17.

***2. మానవుడు భౌతిక భాగములకు సంబంధించని విషయములను గూర్చి వివరించునపుడు వాక్యములో ఈ క్రింది పదములు వాడబడినవి.***

(ఎ) **జీవము :** మానవునిలోనున్న అదృశ్యమైన భాగములో "జీవము" అను పదము బైబిలులో దాదాపు 400 సార్లు వాడబడినది. జీవితమునకు సంబంధించిన భావనలు, ఆలోచనలు, వైఖరి మున్నగు వాటిని గూర్చి చెప్పుటకు ఈ పదము వాడబడినది. ఆదికాండం 2:7, 42:21, ద్వితీ. 4:9, 29, మత్తయి 10:28, 11:29. (బి) **ఆత్మ :** "ఆత్మ" అనెడి పదముకూడా బైబిలులో దాదాపు 400సార్లు వాడబడినది. ఇది ఒక వ్యక్తిలోని అత్యున్నతమైన, అతి ప్రాముఖ్యమైన భాగమును గూర్చి తెలుపును. సామె 20:27, యెషయా 26:9, జెకర్యా 12:1, అపో. 7:59, రోమా 1:9, 1 కొరి. 2:11, యాకోబు 2:26 (సి) **హృదయము :** "హృదయము" అనెడి పదము బైబిలులో 800సార్లు వాడబడినది. బైబిలులో వాడబడిన విధముగా మానసికరీతిలో చూచినట్లయిన హృదయమనునది మానవ జీవిత కేంద్రమనియు, వ్యక్తిత్వపు స్థానమనియు జీవధారలు బయలుదేరే అంతర్భాగమనెడి విషయము మనకు తెలియుచున్నది. సామె. 4:23, యెషయా 2:5, 1 సమూయేలు 16:7, యిర్మియా 17.9-10. రోమా 10:9, యెహెజ్కేలు 36:26. (డి) **శరీరము :-** తిరిగి జన్మించినవారిని, తిరిగి జన్మించనివారిని గూర్చి మాట్లాడునపుడు సహితము "శరీరము" అను పదము ఉపయోగింపబడినది. దేవునికి వ్యతిరిక్తముగా నుండెడి విషయమును, పరిస్థితిని గూర్చి ఇది తెలుపును. అది పడిపోయిన స్వభావము పాపేఛ్ఛతో కూడినది రోమా 7:18, ఎఫెసీ 2:3, రోమా6:6, కొలస్సీ 3.5-9. ఇప్పటి విశ్వాస జీవితము "శరీరమందు జీవించెడి జీవితము" అని పిలువబడుచున్నది. గలతీ 2:20, లోకసంబంధులైన క్రైస్తవులు "శరీరానుసారులై" యున్నారు. 1 కొరి. 3:1-4. (ఇ) **మనస్సు :** మానవుని మనస్సు, అది పనిచేయు విధమునుగూర్చి వాక్యములో చెప్పబడలేదు గాని జీవితముపట్ల వైఖరి, మనఃపూర్వకముగా దేవుని సేవించుటను గూర్చి తెలుపుచున్నది. 1దినవృత్తాంతములు 28:9, పని చేయుటకు మనస్సు కలిగియుండుట. నెహెమ్యా 4:6, దేవునిమీద అనుకొనిన మనస్సు. యెషయా 26:3, చింతించని మనస్సు లూకా 12:29, భ్రష్టమనస్సు రోమా 1:28, మనస్సు విషయములో దైవ నియమమునకు దాసుడై యుండుట. రోమా 7:25, క్రీస్తు మనస్సు మీరు కలిగియుండుడి. ఫిలిప్పీ 2:5.

***3. సృష్టింపబడిన మానవుని స్తోమత :***

(ఎ) **వివేకము :** మానవుడు వివేకము గలిగిన వ్యక్తిగా సృజింపబడినాడు. అతడు గ్రహించగలడు, తెలిసికొనగలడు, తలంచగలడు, తర్కించగలడు. జ్ఞాపకముంచుకొనగలడు, ఊహించగలడు. మానవుడు తెలివితేటల్లో ఎదగగలడు. ఆది. 2:19-20, సామె. 1:2, 5, 7. (బి) **ఇంద్రియ జ్ఞానము :** మానవుడు భావోద్రేకములు గలిగిన వ్యక్తి. అతడు దేవుని స్వరూపమును ప్రతిబింబింపజేయును. దేవుని స్వభావము భావోద్రేకములతో కూడినది. మానవుని హృదయములో గల ప్రేమ, భక్తి, దేవుని అపరిమిత ప్రేమను ప్రత్యక్షపరచును. 1 యోహాను



4:19, 1 కొరింది. 13:13. (సి) **చిత్తము :** డా. స్ట్రాంగ్ నిర్వచనము ప్రకారము 'చిత్తము' లేక సంకల్పము అనునది "ఆయా ఉద్దేశములను, అభిప్రాయములను ఏర్పరచుకొనుటకు జరిగించుపనియై యున్నది". స్వేఛ్ఛాయుతమైన చిత్తము గలవానిగా దేవుడు మానవుని సృజించినాడు. తనకు కావలసినది కోరుకొనుటకును, ఆ ప్రకారముగా పనిచేయగల శక్తి మానవునికి వున్నది. అయినను మానవుని చిత్తము ప్రభావితము కాగలదు. తిరిగి జన్మించనివారి చిత్తమునందు సైతాను పనిచేయును. ఎఫెసీ 2:2. తిరిగి జన్మించినవారి చిత్తముద్వారా దేవుడు పనిచేయును. ఫిలిప్పీ 2:13, యోహాను 6:44. (డి) **మనస్సాక్షి, అంతరాత్మ:** దేవుడు మానవుని మనస్సాక్షిగల వానిగా సృష్టించెను. సృష్టికర్త స్వరూపములో తాను సృష్టింపబడినాడనుటకు ఈ అంతరాత్మ నిదర్శనము. అంతరాత్మ అనునది మనలోనున్న నైతిక జ్ఞానము: మన ప్రవర్తన సరియైనది, కానిది దానిద్వారా మనము గుర్తించగలము. ఆది చిత్తమునకు లోబడి యుండునదికాదు. చిత్తముమీద, మన తలంపులమీద, క్రియలమీద అది తీర్పు తీర్చునదిగా ఉండును. లూకా 11:34-36, రోమా 2:14, 15. దోషముగల అపవిత్రమైన వాతవేయబడిన లేక నిందించు అంతరాత్మ మనిషికి ఉండగలదు. కీర్తన 51:10-12, మత్తయి. 27:3-5, మార్కు 6:14-16, యోహాను 8:9, 1 తిమోతి 4:2, తీతు 1:15. మానవునికి మంచి మనస్సాక్షి వుండును. కార్య. 23:1, 24:16, రోమా 14:22, 1 తిమోతి 1:5, 19, 3:9. రక్షణానుభవము ద్వారా మనస్సాక్షి పవిత్రపర్చబడును. హెబ్రీ 9:14; 10: 22 మనస్సాక్షికి నివేదించుకొనవచ్చును. 2 కొరింథి. 4:2, రోమా 9:1.

## 3. దేవుని ఉద్దేశములలో మానవుడు

***1. దేవుని సృష్టియంతటిలో మానవుడు మకుటములాంటివాడు.***

ఈ భూమిమీద దేవుడు సృజించిన జీవులన్నిటిలో మానవుడొక్కడే తన సృష్టికర్త సారూప్యమును కలిగియున్నాడు. ఎల్లకాలము జీవించెడి జీవమును లేక ఆత్మను కలిగియున్నాడు. అవధులు లేకుండా అభివృద్ధి చెందుట కొరకైనా జ్ఞాన వివేకములు అనుగ్రహింపబడినటు వంటివాడు. కీర్తన 8: 4-6, హెబ్రీ 2: 6-8, ఆదికాండం 9:2-3, యిర్మియా 27-5, మలాకి 2:10.

***2. మానవుని సృజించుటలో దేవుని ఉద్దేశముఈ క్రింది విషయములద్వారా స్పష్టమగుచున్నది.***

(ఎ) మానవునితో అన్యోన్య సహవాసము చేయుటకు, ఆదికాండం 3:8-9, మానవునితో నివసించుటకు దేవుడు అభిలషించును. నిర్గమ 25:8, 2 కొరింథి. 6:16-18. ప్రకటన 21:3. **(బి)** మానవునిమీద తన అపరిమితమైన ప్రేమను వెల్లడి పరుచుటకు, దేవునిది ప్రేమ స్వభావము. తన స్వరూపమునందు తాను సృజించిన వారిపట్ల తన ప్రేమను కనుపరుచుటకు ఆయన కోరెను. ద్వితీ. 33:8,12, యిర్మియా 31:3,1 యోహాను 4:10,12. **(సి)** తాను సృజించిన మానవునిలో మానవునిద్వారా తాను మహిమపర్చబడుటకు, దేవుని మహిమార్థము మానవుడు ఈ లోకములో జీవించవలెను. సామెతలు 16:4, ప్రసంగి 3:10-12, యెషయా 43:7, 1 కొరింథి10:31. **(డి)** దేవుని కుమారుడైన క్రీస్తు మానవునిద్వారా మహిమపర్చబడుటకు, మానవుడు పాపములో పడక పూర్వము ఇది దేవుని ఉద్దేశమై యుండెను. అయినను రక్షింపబడిన మానవునిద్వారా అట్టి ఉద్దేశము నెరవేరినది. కొలస్సీ 1:15-17, యోహాను 17:9-10, రోమా 8:29. **(ఇ)** సైతాను

అధికారములోనున్న ఈ లోకమును విమోచించుటకు, ఈ సృష్టి మానవునిద్వారా మహిమగలదై యుండునట్లుగా దేవుడు సంకల్పించెను, ఆదికాండం 1:28,29, ఎఫెసి 1:4, 1 పేతురు 1:20, మానవుడు తన పతనము ద్వారా దేవుని అభీష్టమును నెరవేర్చ లేకపోయెను. తన కుమారుని పంపుటద్వారా దేవుడు మానవుని విమోచించెను. 2 కొరింధి 5:18-19, విమోచింపబడిన మానవునిద్వారా తాను సృజించిన ఈ భూమినికూడా దేవుని విమోచించును. రోమా 8:19-22.

***3. సృష్టింపబడిన మానవుని విధులు, బాధ్యతలు.***

**(ఎ)** దేవునిపట్ల మానవుని విధులేవనగా (1) ఆయనపట్ల పరిపూర్ణ విధేయత కలిగియుండుట. ఆదికాండం 2:15-17, ద్వితీ. 30:15-16, యెహోషువ 22:5, అపో 5:29 (2) ఆయనకు భయపడి, ఆయనను ప్రేమించి సేవించవలెను. ద్వితీ. 10:12-13; 6:5, (3) ఆయనను నమ్మి, ఆయనయందు విశ్వాసముంచవలెను. కీర్తన 62:8, హెబ్రీ 11:6, (4) దేవుని ఆరాధించవలెను. మత్తయి 4:10, ప్రకటన 19:10. **(బి)** సృష్టి యావత్తును లోబరుచుకొని దానిని ఏలవలసిన విధి మానవునిదై యుండెను. తాను జీవించియున్న తోటను కాయవలసి యుండెను. ఆదికాండం 1:28, 2:15. **(సి)** తన జాతికి సంబంధించినంతవరకు మానవుడు అభివృద్ధి నొంది భూమిని నింపవలసినవాడై యుండెను. ఆది 1:28, 9:1.

## 4. తన తొలి పరిసరాలలో మానవుడు

**(1)** దేవుడు మానవుని సృజించిన వెంటనే ఆయన అతనిని ఆశీర్వదించెను. ఆది 1:28. దేవుని ఆశీర్వాదముతో మానవుడు తన సృష్టికర్త హస్తము నుండి బయలుదేరెను. జలప్రళయము తర్వాత దేవుడు నోవహును ఆశీర్వదించెను. ఆది 9:1. తాను అబ్రహామును పిలిచినప్పుడు ఆయన అతనిని ఆశీర్వదించాడు. ఆది 12:2. పిదప తన ప్రజలను ఆశీర్వదించుటకు దేవుడు తన కుమారుని పంపెను. లూకా 24:50-51. అపో 3:26.

**(2)** ఏదెను తోటను నిర్మించి దేవుడు మానవుని అందులో ఉంచెను. జీవించుటకు కావలసిన వాటన్నిటిని ఆయన మానవునికి దయచేసెను. ఆదికాండం 2:8-9, 15-16. భూమిని దున్ని తోటను కాపాడవలసినది మానవుని మొదటి విధియై యుండెను. ఆది 1:29.

**(3)** నిష్కళంకుడైన, పాపరహితుడైన మానవునితో దేవుడు సహవసించెను. ఆయన అతనితో మాట్లాడినాడు. తన ఆజ్ఞలను అతనికి తెలియజేసెను అతనిలో నివసించెను. ఆది. 1:28-30, ద్వితీ 33-12. దేవునికి ప్రియుడుగా, ఆయనద్వారా అతడు క్షేమము కలిగి యుండెను.

**(4)** "జీవ వృక్షమును"మరియు "మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షము" ను దేవుడు నాటెను. ఆదికాండం 2:9,17. మానవుని విధేయతను, విశ్వాసమును, ప్రేమను పరీక్షించుటకు, స్వేచ్ఛా పూర్వకముగా తాను అనుకున్న దానిని చేయుగల సాధ్యతను మానవుడు కలిగియుండునట్లుగా, దేవుడు తన అపరిమితమైన జ్ఞానము ననుసరించి మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షమును దేవుడు తోటలో ఉంచెను. జీవవృక్షము మానవుని నిరీక్షణ చిహ్నమై యుండినది. పాపముద్వారా ఆ వృక్షమునకు నడుపు మార్గము మూసివేయబడినది. ఆది 3:22-24, యేసుక్రీస్తు ద్వారా జీవవృక్షమునకు మార్గము మరల తెరువబడినది. ప్రకటన 2:7, 22:1-3.



## మే నెల గళ్ళ నుడికట్టు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ✡ | 3 | ✡ | 4 | 5 | | 6 |
| | ✡ | 7 | | | ✡ | | | ✡ | |
| | ✡ | | ✡ | | ✡ | | | ✡ | |
| 8 | 9 | | | ✡ | 10 | | | 11 | ✡ |
| | | ✡ | ✡ | ✡ | | ✡ | ✡ | | ✡ |
| ✡ | 12 | | ✡ | 13 | | ✡ | 14 | | 15 |
| 16 | ✡ | ✡ | 17 | ✡ | ✡ | ✡ | ✡ | ✡ | |
| | ✡ | 18 | | | ✡ | 19 | | | |
| | ✡ | ✡ | 20 | | | ✡ | ✡ | ✡ | |
| 21 | | | | ✡ | ✡ | 22 | | | |

**సూచనలు:**

1. స్పందనలో ప్రింట్ చేసిన గ.ను.క. లోనే పంపాలి. వేరుగా పంపినవి స్వీకరింపబడవు.
2. పూర్తిచేసిన గ.ను.క మే 20 లోపు మాకందేటట్లు పంపాలి. **ఇతర రాష్ట్రాలనుండి పంపేవారు స్పందన మీకు అందిన వెంటనే గనుక పూర్తిచేసి పంపండి. ఆ తరువాతి నెలలోనయినా అన్నీ కరెక్టు రాసినవారి పేర్లు ప్రకటిస్తాము.**

పూర్తి చేసి పంపిన వారి పేరు:..........................................కోడ్ నెం:.......

**అడ్డం :**

1. మన శత్రువులైన - - - నిందనుబట్టిన దేవునికి భయపడి ప్రవర్తింప కూడదా? (నెహెమ్యా)
4. క్రీస్తునందు విశ్వాసముంచుట మాత్రమేగాక ఆయన - - - - శ్రమపడుటయు ఆయన...
7. నడికట్లను వర్తకులకు అమ్మును. బలమును - - - యు ఆమెకు వస్త్రములు. (సామెతలు)
8. ఆయన ఎఱ్ఱసముద్రమును గద్దింపగా అది ఆరిపోయెను - - - - మీద నడుచునట్లు వారిని అగాధజలములలో నడిపించెను. (కీర్తన)
10. తన్ను దండులో చేర్చుకొనిన వానిని సంతోషపరచవలెనని ఈ - - - వ్యాపారములలో చిక్కుకొనడు. (పౌలు)
12. - - యెప్పేకు దగ్గరగా వుండుటచేత





